జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 14 సంచిక 315 విశాఖపట్నం | శనివారం 31 జులై 2021 | 8 పేజీలు | వెల : 5.00

# రోడ్ల మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: జగన్

**గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సన్నద్ధం కావాలి**

**అర్హులైన పేదలందరికీ 90 రోజుల్లో ఇంటి స్థలాలు మంజూరు చేయాలి**

**పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష**



అమరావతి, జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ 'క్లాప్' కార్యక్రమంపైనా కూడా సీఎం సమీక్షించారు. క్లాప్ కార్యక్రమంపై ముఖ్యమంత్రికి అధికారులు వివరాలందించారు. మున్సిపాలిటీ, నగరాల్లో రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖతో సమన్వయం చేసుకుని కార్యాచరణ రూపొందించాలని.. పట్టణాలు, నగరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వర్షాకాలం ముగియగానే రోడ్ల మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం తెలిపారు. కన్‌స్ట్రక్షన్, డిమాలిషన్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలని సీఎం వైఎస్ జగన్ సూచించారు. విశాఖ, విజయవాడ, తిరుపతిల్లో ఇప్పటికే ప్లాంట్లు ఉన్నాయని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, అనంతపురంల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టులు పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ఏమన్నారంటే..

గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సన్నద్ధం కావాలని సీఎం ఆదేశాలు

దీనివల్ల ప్రతి 2వేల జనాభాకు ఒక రిజిస్ట్రేషన్ ఆఫీసు వస్తుందన్న సీఎం

**ప్రజలకు అత్యంత చేరువలో సేవలు లభిస్తాయి:**

దీంతోపాటు.. ఆ గ్రామ, వార్డు సచివాలయాల్లో పరిధిలో భూములపై తగిన పర్యవేక్షణ ఉంటుంది

దీనివల్ల ఆక్రమణలు, అన్యాక్రాంతాలకు ఆస్కారం ఉండదన్న సీఎం

అర్హులైన పేదలందరికీ కూడా 90 రోజుల్లో ఇంటి స్థలాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్న సీఎం

పేద కుటుంబాలు ఇంటి స్థలం కోసం మధ్యవర్తులతో పాటు, ఇతరులమీదో, ఇతర మార్గాలమీద ఆధారపడాల్సిన అవసరంలేని పరిస్థితిని తీసుకొచ్చామన్న సీఎం

అలాగే ఉల్లంఘనలు, ఆక్రమిత ప్రాంతాల్లో కనీస సదుపాయాలులేని పరిస్థితి ఉండకూడదనే భారీ ఎత్తున 30 లక్షలకుపైగా ఇళ్ల స్థలాలు మంజూరు చేశాం

దీంతో పాటు, 15 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించామన్న సీఎం

దీనికోసం పెద్ద ఎత్తున ఖర్చు పెడుతున్నాం

అర్హులైన వారు రాజమార్గంలో పట్టా తీసుకునే పరిస్థితిని మనం సృష్టించాం:

ఇకపై అక్రమ ప్రాంతాల్లో, ఆక్రమిత ప్రాంతాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకునే వారిని నెట్టివేసే పరిస్థితులను పూర్తిగా తీసివేశాం

పేదవాడికి ఇంటి స్థలం లేదని మన దగ్గరకు వచ్చినప్పుడు అర్హుడైతే 90 రోజుల్లోగా వెంటనే ఇంటి పట్టాను మంజూరుచేసే కార్యక్రమం చేస్తున్నాం:

**విశాఖపట్నంలో చేపట్టనున్న పలు అభివృద్ధి ప్రాజెక్టులపైనా సీఎం సమీక్ష**

బీచ్‌కారిడార్, మల్టీలెవర్ కార్‌పార్కింగ్, నేచురల్ హిస్టరీ పార్క్, మరియు మ్యూజియం, బీచ్ కారిడార్ ప్రాజెక్టులపై సీఎం సమీక్ష

టిడ్కో ఇళ్ల నిర్మాణాలు, కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనపై సీఎం సమీక్ష

నిర్దేశించుకున్న షెడ్యూలు ప్రకారం టిడ్కోఇళ్లు పూర్తికావాలన్న సీఎం

అదే సమయంలో మౌలిక సదుపాయాల కల్పనపైనా దృష్టిపెట్టాలన్న సీఎం

మొదటివిడతలో భాగంగా చేపట్టిన 38 లొకేషన్లలో 85, 888 ఇళ్లలో సుమారు 45 వేలకుపైగా ఇళ్లు మూడు నెల ల్లోగా, మిగిలిన ఇళ్లు డిసెంబర్‌లోగా అప్పగిస్తామన్న అధికారులు

(మిగతా 2లో..)

## పార్లమెంట్ ఉభయ సభలు సోమవారానికి వాయిదా

న్యూఢిల్లీ, జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: పార్లమెంట్ ఉభయ సభలు సోమవారానికి వాయిదా పడ్డాయి. పెగాసస్‌పై చర్చకు విపక్షాలు పట్టుబట్టాయి. విపక్షాల ఆందోళనలతో ఉభయ సభలు సోమవారానికి వాయిదా పడ్డాయి.

పార్లమెంట్ ఉభయ సభల్లో పెగాసస్ దుమారం చెలరేగుతోంది. విపక్షాలు ఆందోళన దిగాయి. పెగాసస్ వ్యవహారంపై చర్చకు పట్టుబడుతున్నాయి.

లోకసభ వాయిదా

విపక్షాల ఆందోళనల నడుమ లోక్‌సభ మధ్యాహ్నం 12.00 గంటల వరకు వాయిదా పడింది.

రాజ్యసభ వాయిదా

విపక్షాల ఆందోళనల నడుమ రాజ్యసభ మధ్యాహ్నం 12.00 గంటల వరకు వాయిదా పడింది.

తొమ్మిదవ రోజు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమాయ్యాయి. పోలవరంపై లోక్‌సభలో వైఎస్సార్ సీపీ



వాయిదా తీర్మానం ప్రవేశ పెట్టింది. పోలవరం అంచనా వ్యయాన్ని ఆమోదించాలని ఎంపీ తలారి రంగయ్య ఈ వాయిదా తీర్మానం ఇచ్చారు. కాగా, ప్రారంభమైన కాసేపటికే రాజ్యసభ వాయిదా పడింది.

## ఒలింపిక్స్‌లో పీవీ సింధు దూకుడు..

**సెమీస్ కు దూసుకెళ్లిన తెలుగు తేజం ..**

టోక్యో, జులై 30, ప్రజాపాలన ప్రతినిది : టోక్యో ఒలింపిక్స్ లో పీవీ సింధు దూకుడు కొనసాగుతోంది. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకమే టార్గెట్‌గా బరిలోకి దిగిన పీవీ సింధు మరో ఘన విజయాన్ని నమోదు చేసింది. క్వార్టర్ ఫైనల్ లో ఐదో ర్యాంకర్ జపాన్ క్రీడాకారిణి అకానె యమగుచిపై వరుస సెట్లలో గెలుపొందింది. 21 -13, 22-20 తేడాతో విజయకేతనం ఎగురవేసింది. మొదటి సెట్ లో అలవోకగా నెగ్గిన సింధు.. రెండో సెట్ లో ప్రత్యర్థి నుంచి సవాల్ ఎదురైంది. ఇద్దరూ ప్లేయర్లు ప్రతి పాయింట్ కోసం హోరాహోరీగా పోటీపడ్డారు. సుదీర్ఘమైన ర్యాలీలు ఆడారు. రెండో సెట్ లో గేమ్ పాయింట్ కాచుకుని మ్యాచ్ గెలిచింది పీవీ సింధు. 56 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్ లో సింధు నెగ్గింది. గతంలో వీరిద్దరూ 18 సార్లు పోటీపడగా 11-7తో సింధుదే పైచేయి.






## రాగల 48 గంటల్లో తేలికపాటి వర్షాలు..

విశాఖపట్నంజులై 30, ప్రజాపాలన ప్రతినిధి:: బంగాళాఖాతం ఉత్తర ప్రాంతంలో ఏర్పడిన తీవ్ర అ?ల్పపీడనం కొనసాగుతోంది. గ్యాంగ్టక్ పశ్చిమ బెంగాల్‌కు సమీపంలో తీవ్ర అల్పపీడనం కదులుతోందన్నట్లు విశాఖపట్నం వాతావరణ కేంద్రం తెలిపింది. దీనికి అనుబంధంగా కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టనికి 7.6కి.మీ ఎత్తున విస్తరించిందని, దీంతో రాబోయే 48 గంటల్లో పశ్చిమ బెంగాల్, జార?ండ్, బీహార్ వైపు కదిలే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. తీవ్ర అల్పపీడనం ప్రభావంతో ఏపీలో రాగల 48 గంటలు పాటు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని, అలాగే ఒకటి రెండు చోట్లా ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## ఏలూరు మేయర్‌గా నూర్జహాన్



ఏలూరు జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు నగర మేయర్ పీఠంపై వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడింది. ఏలూరు కార్పొరేషన్ ఆవిర్భవించిన తర్వాత మూడోసారి జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయభేరి మోగించింది. నూతన పాలక వర్గం శుక్రవారం కొలువుదీరింది. నగర మేయర్‌గా నూర్జహాన్, డిప్యూటీ మేయర్లుగా జి.శ్రీనివాసరావు, ఎన్.సుధీర్‌బాబు ఎన్నికయ్యారు. ఏలూరు కార్పొరేషన్‌లోని 50వ డివిజన్ నుంచి గెలుపొందిన నూర్జహాన్ రెండోసారి మేయర్ అయ్యారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని నగర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లేందుకు సన్నద్ధం అవుతున్నారు. 2014లో ఆమె తొలిసారి మేయర్ పీఠాన్ని అధిరోహించారు.

రెండో డిప్యూటీ మేయర్/వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక..

రెండో డిప్యూటీ మేయర్/వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికలో భాగంగా తిరుపతి రెండో డిప్యూటీ మేయర్‌గా భూమన అభినయరెడ్డి ఎన్నికయ్యారు.

విశాఖ: జీవీఎంసీ రెండో డిప్యూటీ మేయర్‌గా కట్టమూరి సతీష్ ఎన్నికయ్యారు

విజయనగరం: నెల్లిమర్ల నగర పంచాయతీ రెండో వైస్ ఛైర్మన్‌గా కారుకొండ కృష్ణ, సాలూరు మున్సిపల్ రెండో వైస్ ఛైర్మన్‌గా అప్పలనాయుడు, బొబ్బిలి మున్సిపల్ రెండో వైస్ ఛైర్మన్‌గా చెలికాని మురళి ఎన్నికయ్యారు. విజయ నగరం డిప్యూటీ మేయర్‌గా కొలగట్ల శ్రావణి ఎన్నికయ్యారు.

కడప నగరపాలక సంస్థ రెండో డిప్యూటీ మేయర్‌గా నిత్యానందరెడ్డి ఎన్నికయ్యారు.

అనంతపురం: గుంతకల్లు మున్సిపల్ రెండో వైస్ ఛైర్మన్‌గా నైరుతిరెడ్డి ఎన్నికయ్యారు. అనంతపురం కార్పొరేషన్ రెండో డిప్యూటీ మేయర్‌గా విజయ్‌భాస్కర్‌రెడ్డి ఎన్నికయ్యారు.

## తూ.గో.జిల్లాలో విజృంభిస్తున్న కరోనా

తూ.గో.,జులై 30, ప్రజాపాలన ప్రతినిధి:జిల్లాలో కరోనా మళ్లీ విజృంభిస్తోంది. పాజిటీవ్ కేసులు పెరుగుతుండడంతో కొన్ని ప్రాంతాల్లో అధికారులు కర్ఫ్యూ అమలు చేస్తున్నారు. దీంతో చాలా మంది స్వచ్ఛంధంగా వచ్చి టీకాలు వేయించుకుంటున్నారు. మొదట్లో వ్యాక్సిన్ వేయించుకోడానికి భయపడిన వారు కరోనా కేసులు పెరుగుతుండడంతో టీకాలు వేయించుకుంటున్నారు. అంబాజీపేట మండలంలో, మాచవరం, పుల్లేగుర్రు, దంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం గ్రామాల్లో కర్ఫ్యూ అమలవుతోంది. ఆయా ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుంచి




మధ్యాహ్నం 2 గంటల వరకు షాపులు తెరవడానికి అనుమతి ఇచ్చారు. 2 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు కర్ఫ్యూ అమలవుతోంది. కోనసీమలోని రాజోలు నియోజకవర్గంలో తాటిపాక మఠంలో కర్ఫ్యూ అమలవుతోంది. తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 175 కట్టడి ప్రాంతాలుగా అధికారులు గుర్తించారు. కరోనా కేసుల నమోదులో ఈ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

# రోడ్ల మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: జగన్

(మొదటిపేజీ తరువాయి)

లబ్ధిదారులకు ఇళ్లుఅప్పగించేటప్పుడు పూర్తిగా అన్నిరకాల వసతులతో ఇవ్వాలన్న సీఎం

మౌలికసదుపాయాలు విషయంలో రాజీ పడొద్దన్న సీఎం

**వైఎస్సార్ అర్బన్ క్లినిక్స్ నిర్మాణంపైనా సీఎం సమీక్ష**

విజయవాడ, గుంటూరు, నెల్లూరుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తిచేయడానికి కార్యాచరణ సిద్ధంచేయాలని సీఎం ఆదేశం

గత ప్రభుత్వం హయాంలో ఈ ప్రాజెక్టులను అసంపూర్తిగా విడిచిపెట్టారని సమావేశంలో ప్రస్తావన

మూడు ప్రాంతాల్లో ట్రీట్‌మెంట్‌ప్లాంట్లకు పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు సిఫార్సులు

లేకపోతే నదులు కలుషితం అవుతున్నాయని ఆందోళన

ఈ నేపథ్యంలో మూడు చోట్ల వెంటనే ట్రీట్ మెంట్‌ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

మంగళగిరి – తాడేపల్లి, మాచర్ల, కర్నూలులో ట్రీట్‌మెంట్‌ప్లాంట్ల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్న సీఎం

పులివెందులలో పైలట్ ప్రాజెక్టుగా మహిళా మార్ట్

మహిళా మార్ట్ నిర్వహణపై సీఎం అభినందనలు

మహిళా సంఘాల సహాయంతో మార్ట్ నిర్వహణ బాగుందన్న సీఎం

మార్ట్‌లో మహిళలను భాగస్వాములుగా చేయడం బాగుందన్న సీఎం

తక్కువ ధరలకూ వారికి అందుబాటులో సరుకులు అందడం బాగుందన్న సీఎం

ఒక్కో మహిళ నుంచి రూ.150ల చొప్పున 8వేలమంది మహిళా సంఘాల సభ్యులనుంచి సేకరించి, ఆ డబ్బుతో మార్టు పెట్టామన్న అధికారులు

మెప్మా దీనిపై పర్యవేక్షణ చేస్తుందన్న అధికారులు

మెప్మా ఉత్పత్తులు కూడా ఈ మార్ట్‌లో ఉంచామన్న అధికారులు

మార్ట్ నిర్వహణ పనితీరుపై నిశిత పరిశీలన చేసి.. మిగతాచోట్ల కూడా అలాంటి ప్రయత్నాలు చేయాలన్న సీఎం

ఈ సమీక్షా సమావేశంలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నీరబ్ కుమార్ ప్రసాద్, పురపాలక, పట్టణాభివృద్ధి స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, ఏఎంఆర్‌డీఏ కమిషనర్ పి లక్ష్మీ నరసింహం, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి వి రామ మనోహరరావు, మున్సిపల్ తఅడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఎం ఎం నాయక్, ఏపీ టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# జూనియర్ ప్రకంపనలు..!

విజయవాడ, జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త కష్టాలను ఎదుర్కొంటున్నారు. సొంత పార్టీలోనే ఆయన నాయకత్వంపై నమ్మకాలు చెదిరిపోతున్నాయి. నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నడూ చంద్రబాబు ఇంతటి క్రైసిస్ ను ఎదుర్కొనలేదు. ఒకవైపు జగన్ మరోవైపు సొంత పార్టీలో జూనియర్ ఎన్టీఆర్ ప్రకంపనలు చంద్రబాబుకు నిద్రలేకుండా చేస్తున్నాయి. ఈ సమస్య నుంచి ఎలా అధిగమించాలో చంద్రబాబుకు అర్థం కాకుండా ఉంది.ఒక చోట కాదు చంద్రబాబు వెళ్లిన ప్రతి చోటా జూనియర్ ఎన్టీఆర్ రావాలని నినాదాలు వినపడుతున్నాయి. నెక్స్ట్ సీఎం జూనియర్ ఎన్టీఆర్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. అంటే వచ్చే ఎన్నికలకు సీఎంగా జూనియర్ ఎన్టీఆర్ ను ప్రకటించాలన్నది క్యాడర్ నినాదంగా ఉంది. అంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా క్యాడర్ అంగీకరించడం లేదన్న సంకేతాలు ప్రజల్లోకి బలంగా వెళుతున్నాయి. ఇది వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు తెలియని దెబ్బ తగులుతుందనడం వాస్తవం.నిజానికి జూనియర్ ఎన్టీఆర్ తాను రాజకీయాల్లోకి రాబోనని చెప్పేశారు. అయినా ఆయన అభిమానులు, టీడీపీ క్యాడర్ మాత్రం రావాల్సిందేనంటుంది. దీనికి ప్రధానకారణం గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ దెబ్బతినింది. దీనికి తోడు చంద్రబాబు కుమారుడు లోకేష్ నాయకత్వాన్ని ఎవరూ స్వాగతించడం లేదు. తెలుగుదేశం పార్టీని కేవలం జూనియర్ ఎన్టీఆర్ మాత్రమే కాపాడగలడన్న విశ్వాసాన్ని క్యాడర్ వ్యక్తం చేస్తుంది.ఇది చంద్రబాబుకు రాజకీయంగా, కుటుంబ పరంగా ఇబ్బందికరంగా మారింది. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు జూనియర్ ను చంద్రబాబు పట్టించుకోలేదు. ఇప్పుడు వచ్చి మద్దతివ్వమంటే జూనియర్ ఎన్టీఆర్ ఇస్తారా? అన్నది ప్రశ్న. రాజకీయం కోసం చంద్రబాబు ఏ స్థాయికైనా దిగివచ్చి జూనియర్ ఇంటికి వెళతారు. కానీ భవిష్యత్ లో తన కుమారుడికి జూనియర్ ఇబ్బందిగా మారతారన్న ఏకైక భావనతోనే ఆయనను దూరం పెట్టాల్సి వస్తుంది. ఎన్నికలకు మూడేళ్ల ముందే జూనియర్ నినాదం ఇలా విన్పిస్తుంటే, ఇక ఎన్నికల సమయానికి రీసౌండ్ ఎలా ఉంటుందో చూడాలి మరి.

**దగ్గుబాటి లెక్కేంటీ..**

రాజకీయాల్లో దూరదృష్టితో ఆలోచించే వారే ఎక్కువ కాలం మనగలుగుతారు. అందులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ముందు వరసలో ఉంటారు. చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి గురించి కాదు తన కుటుంబం, పార్టీ గురించి కూడా దూరదృష్టితో ఆలోచిస్తారు. అధికారం కోసం ఎవరినైనా వదులుకునేందుకు సిద్ధపడతారు. ముప్పు ఉందని తెలిస్తే వారిని ముందుగానే తీసి పారేస్తారు. అనలు చంద్రబాబు అధికారంలోకి వచ్చింది, తెలుగుదేశం పార్టీని హస్తగతం చేసుకుంది అలాగే. అప్పట్లో తన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావును అధికారంలోకి వచ్చేంత వరకూ ఉపయోగించుకుని ఆ తర్వాత నెట్టి పారేశారు. బాబు దెబ్బకు దగ్గుబాటి రెండు దశాబ్దాల నుంచి రాజకీయంగా కోలుకోలేకపోయారు. ఇక హరికృష్ణ కూడా పార్టీ లో తన తర్వాత అడ్డు వస్తారని భావించి ఆయనను పక్కన పెట్టేశారు. అలాంటిది జూనియర్ ఎన్టీఆర్ ను పార్టీలోకి తీసుకొచ్చి కొరివితో తలగోక్కుంటారా? అన్న ప్రశ్నను ఎవరిని అడిగినా లేదనే సమాధానం వస్తుంది. జూనియర్ ఎన్టీఆర్ రావాలంటూ క్యాడర్ రెచ్చిపోయే కొద్దీ చంద్రబాబు ఆ ఫ్యామిలీని మరింత దూరం చేస్తారన్నది వాస్తవం. అందరూ కోరినట్లు, కోరుతున్నట్లు చంద్రబాబు జూనియర్ ఎన్టీఆర్ ను పార్టీలోకి తెచ్చి పదవులు ఇచ్చి నెత్తిమీద కూర్చోబెట్టుకునే ప్రస్తకి లేదు. ఇది అందరికీ తెలిసిన సత్యమే.కాని ఎన్నికల సమయానికి జూనియర్ ఎన్టీఆర్ తో ప్రచారం చేయించే కార్యక్రమానికి మాత్రం చంద్రబాబు ప్రయత్నాలు చేస్తే చేయవచ్చు. ఎందుకంటే అది తనకు ఉపయోగం. జూనియర్ ఎన్టీఆర్ ను కేవలం ప్రచార రథానికే పరిమితం చేస్తారు తప్పించి పార్టీ పదవులు ఇచ్చే అవకాశం లేదు. అయితే తెలుగుదేశం పార్టీని కాపాడుకోవడానికి జూనియర్ వస్తారా? రారా? అన్నది ఆయనే తేల్చుకోవాలని చంద్రబాబు అన్నా అనవచ్చు. మొత్తం మీద చంద్రబాబు క్యాడర్ ఎంత గగ్గోలు పెట్టినా జూనియర్ విషయంలో ఎటువంటి వత్తిళ్లకు లొంగరు. ఎందుకంటే ఆయన చంద్రబాబు

## బ్యాంకులను ఇబ్బంది పెడుతున్న మొండి బకాయిలు

న్యూఢిల్లీ, జూలై 30,:బ్యాంకులకు మొండిబాకీల భయం పట్టుకుంది. ముఖ్యంగా రిటైల్ సెగ్మెంట్‌లోని లోన్లు ఎన్‌పీఏలుగా మారతాయని భయపడుతున్నాయి. కరోనా సెకెండ్ వేవ్ వలన ఏప్రిల్?జూన్ మధ్య బ్యాంకుల నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పీఏ?మొండిబాకీలు) పెరిగాయని అంచనా. ఇప్పటికే జూన్ క్వార్టర్ రిజల్ట్స్‌ను ప్రకటించిన బ్యాంకుల ఎన్‌పీఏలు పెరగడాన్ని చూడొచ్చు. 2020?21 ఫైనాన్షియల్ ఇయర్‌లో కూడా బ్యాంకుల ఎన్‌పీఏలు పెరిగాయి. కానీ, ఎన్‌పీఏ అకౌంట్లుగా గుర్తించడంపై కొంత వెసులుబాటు ఇవ్వడంతో పాటు, లోన్ రీస్ట్రక్చరింగ్‌కు ఆర్‌బీఐ అనుమతి ఇవ్వడంతో ఫైనాన్షియల్ సంస్థల మొండిబాకీలు పెద్దగా పెరిగినట్టు కనిపించలేదు. కానీ, ఈ సారి ఆ పరిస్థితులు లేవు. చిన్న కంపెనీలు, కార్పొరేట్లకు ఇచ్చిన లోన్లు పెద్దగా ఎన్‌పీఏలుగా మారడంలేదని, కానీ, రిటైల్ సెగ్మెంట్‌లోని లోన్లు ఎక్కువగా ఎన్‌పీఏగా మారుతున్నాయని బ్యాంకింగ్ ఎక్స్‌పర్ట్‌లు చెబుతున్నారు. కరోనా సెకెండ్ వేవ్ దెబ్బకు ఈ ఏడాది జూన్ క్వార్టర్‌లో రిటెయిలర్ల రీపేమెంట్ సామర్థ్యం తగ్గింది. దీంతో పాటు తమ ఉద్యోగుల్లో కొంత మంది కరోనా బారిన పడ్డారని, లోన్లను సేకరించడంపై దీని ప్రభావం ఉందని ఓ ప్రైవేట్ బ్యాంక్‌కు చెందిన ఉద్యోగి అన్నారు. ప్రైవేట్ బ్యాంకులయిన యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు జూన్ క్వార్టర్‌కి గాను స్లిప్పేజ్‌లు పెరిగాయని ప్రకటించాయి. ముఖ్యంగా రిటెయిల్ సెగ్మెంట్‌లో ఇది ఎక్కువగా కనిపిస్తోందని పేర్కొన్నాయి. స్లిప్పేజ్ అంటే లోన్ అకౌంట్ నాన్ పెర్ఫార్మింగ్ అకౌంట్(ఎన్‌పీఏ)గా మారడం. ఐసీఐసీఐ బ్యాంక్ రిటైల్ ఎన్‌పీఏలు (3.8 శాతం) ఈ ఏడాది జూన్ క్వార్టర్‌లో ఏడేళ్ల గరిష్టాన్ని తాకాయి. ముందుకెళ్లే కొద్దీ రిటైల్ లోన్ల బుక్ క్వాలిటీని బ్యాంకు మెరుగుపరుచుకోవాల్సి ఉంటుంది. కిసాన్ క్రెడిట్ కార్డు సెగ్మెంట్‌లో ఐసీఐసీఐ బ్యాంక్ స్లిప్పేజ్‌లు ఎక్కువగా ఉన్నాయి. సెకెండ్ వేవ్ వలన లోన్ రీపేమెంట్ కలెక్షన్స్ తగ్గాయి. మేనేజ్‌మెంట్ కూడా ఆక్షన్ నోటిస్‌లను ఇవ్వడం తగ్గించింది. దీంతో బ్యాంక్‌కు చెందిన జువెల్ లోన్ (గోల్డ్ లోన్) పోర్టుఫోలియోలో కూడా స్లిప్పేజ్‌లు ఎక్కువగా ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మొండిబాకీలు కూడా జూన్ క్వార్టర్‌లో పెరిగాయి. ఇందులో కూడా చిన్న లోన్లే ఎక్కువగా ఎన్‌పీఏలుగా మారుతున్నాయి. మొండిబాకీలు పెరుగుతున్నప్పటికీ, సెప్టెంబర్ క్వార్టర్‌లో రీపేమెంట్ కలెక్షన్స్ పెరుగుతాయని దేశీయ బ్యాంకులు అంచనావేస్తున్నాయి. దీంతో బకాయిలు తొందరలోనే రికవరీ అవుతాయని ఆశిస్తున్నాయి.

# జగన్ సర్కార్ కు మోడీ షాక్..!



విజయవాడ, జులై 30, :అసలే ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న జగన్ సర్కారుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు తీవ్ర దెబ్బ వేసేసింది. ఇప్పటికే నిధులు తెచ్చుకోలేక అప్పులు కూడా పుట్టక.. నానా రకాలుగా తిప్పలు పడుతున్న జగన్ ప్రభుత్వం ముందర కాళ్లకు బంధాలు వేసేసింది. దీంతో ఇప్పుడు జగన్ సర్కారు ఏం చేస్తుంది ? ఎలా ముందుకు వెళ్తుంది ? ఏవిధంగా దీని నుంచి బయటకు వస్తుంది ? అనే అంశాలు చాలా ఆసక్తిగా మారాయి. విషయంలోకి వెళ్తే.. రాష్ట్రాలకు కేంద్రం నుంచి అనేక రూపాల్లో నిధులు అందుతూ ఉంటాయి. వీటిలో కొన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించినవి కూడా ఉంటాయి. కేంద్రం యునానిమస్‌గా కొన్ని పథకాలను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. వీటికి సంబంధించి.. కొన్నింటికి పూర్తిగా కేంద్రమే నిధులు ఇస్తుండగా.. కొన్ని పథకాలకు మాత్రం రాష్ట్రాలు తమ వాటాను జోడించి.. ఆయా పథకాలను అమలు చేయాలి. వీటిని ప్రధాన మంత్రి ఆవాస్ యోజన.. తదితర పథకాలు ఉన్నాయి. అయితే.. ఇలా కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు ఇస్తున్న నిధులను దేశంలోని చాలా రాష్ట్రాలు తమ అవసరాలను బట్టి.. వేర్వేరు పథకాలకు మళ్లిస్తున్నాయి. గతంలో చంద్రబాబు హయాంలోనూ కేంద్రం ఇచ్చిన నిధులను వేర్వేరు పథకాలకు మళ్లించిన చరిత్ర ఉంది. ఇది సహజంగా అన్ని రాష్ట్రాలూ చేసేవే.ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లోని బీజేపీ నేతలు.. రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగ్రహం కూడా వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్రం ఇస్తున్న నిధులను వేరే పథకాలకు మళ్లిస్తున్నారని.. దీంతో కేంద్రానికి పేరు రావడం లేదని.. నాయకులు పెద్ద పెట్టున ఆరోపణలు కూడా చేస్తున్నారు. ఈ క్రమంలో కేంద్రంలోని మోడీ సర్కారు అలెర్ట్ అయింది. తాము ఇస్తున్న పథకాల నిధులను వేరే పథకాలకు మళ్లించరాదని నిర్దేశించింది. కొన్నాళ్ల కిందట సీఎంలతో సమావేశం నిర్వహించిన ప్రధాని మోడీ.. దీనిపై వారికి దిశానిర్దేశం చేశారు. "మీ పథకాలకు మీ నిధులు వాడుకోండి. మా పథకాల కు మేం ఇస్తున్న నిధులను దారిమళ్లించకండి' అంటూ.. హితవు పలికారు. అయితే.. ఇది సాధారణంగా కేంద్రంలోని ఏ ప్రభుత్వమైనా.. చెప్పే సంగతేనని అందరూ అనుకున్నారు. కానీ, అనూహ్యంగా మోడీ ఇప్పుడు రాష్ట్రాలకు అలెర్ట్ పంపించారు. తాము ఇస్తున్న నిధులను తమ పథకాలకు మాత్రమే ఖర్చు చేయాలని.. లేకపోతే.. సదరు నిధులను వెనక్కి తీసుకుంటామని మోడీ హెచ్చరించారు. దీనికి సంబంధించి ఏపీతో సహా 20 రాష్ట్రాలకు లేఖలు రాశారు. దీనిపై ఏపీ ఇంకా సమ్మతి తెలియజేయాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో కేంద్రం 25% లోపు మాత్రమే నిధుల్ని రాష్ట్రాలకు ఇస్తుంది.రాష్ట్రం తన వాటా నిధులను కూడా జతచేసి అందులో 75% ఖర్చు చేసిందని నిర్ధారించుకున్న తర్వాతే మిగిలిన నిధులను కేంద్రం విడుదల చేస్తుంది. ఒకవేళ ఏవైనా కారణాలతో నిధులు ఖర్చు చేయకపోతే మాత్రం ?ఆ సొమ్మంతా తిరిగి నోడల్ ఏజెన్సీ ఖాతాలకు తిరిగి జమ చేయాల్సి చేయాల్సి వుంటుంది. ఇది రాష్ట్రాలకు పెద్ద దెబ్బ. ముఖ్యంగా ఏపీ వంటి ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న రాష్ట్రానికి శరాఘాతమనే చెప్పాలి. ఎందుకంటే..కేంద్రం ఇస్తున్న పథకాల నిధులను వేరే కార్యక్రమాలకు మళ్లిస్తున్న రాష్ట్రాల్లో ఏపీ కూడా ఉంది. మరి ఈ నేపథ్యంలో దీనికి కనుక జగన్ అంగీకరిస్తే.. రాష్ట్రం మరిన్ని ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోవడం ఖాయం. అలాగని అంగీకరించకపోతే.. కేంద్రం ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది. దీంతో ఇప్పుడు జగన్ తీవ్ర సంకటస్థితిని ఎదుర్కొంటున్నారని అంటున్నారు పరిశీలకులు. మరి ఏం జరుగుతుందో చూడాలి.



## భూసేకరణ పనులు సత్వరమే పూర్తి చేసి వివిధ ప్రాజెక్టులు

నెల్లూరు జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లాలో భూసేకరణ పనులు సత్వరమే పూర్తి చేసి వివిధ ప్రాజెక్టులు, పథకాలు చేపట్టుటకు మార్గం సుగమం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ కె వి ఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో భూసేకరణ, అన్యాక్రాంతం భూములు ప్రతిపాదనలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ రెవెన్యూ సంయుక్త కలెక్టర్ శ్రీ హరేందిర ప్రసాద్ తో కలిసి రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కండలేరు, చెన్నై- బెంగళూరు పారిశ్రామిక నడవ, నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైను, జాతీయ రహదారులు 71, 167%ఎ% , దగదర్తి విమానాశ్రయం, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ తదితర ప్రాజెక్టుల కోసం అవసరమైన భూముల పై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన సేకరించాలన్నారు. ముఖ్యంగా కండలేరు ప్రాజెక్టు పరిధిలో ఇంకనూవున్న గుండవోలు, రాంపూర్, రేగడి పల్లి గ్రామాల ప్రజలను తరలించి వారికి వచ్చే ఆగస్టు 15వ తేదీలోగా పునరావాసం కల్పించాలన్నారు. చెన్నై బెంగళూరు పారిశ్రామిక నడవ పరిధిలో గల రైతులను సంప్రదించి కాలయాపన చేయకుండా వచ్చే ఆగస్టు 10వ తేదీ లోగా 430 ఎకరాలను సేకరించాలన్నారు. నవరత్నాల లో భాగంగా నిర్మించవలసిన రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాల భవనాలు, గ్రామ ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన స్థలం లేక జాప్యం జరుగుతోందని ఇందుకోసం అవసరమైన స్థలాలను వెంటనే సేకరించాలన్నారు. సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు అవసరమైన భూములను కూడా సత్వరమే సేకరించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ చిన్న ఓబులేసు, నెల్లూరు, కావలి, గూడూరు, నాయుడుపేట, ఆత్మకూరు ఆర్ డి వో లు శ్రీ హుస్సేన్ సాహెబ్, శ్రీ సీనా నాయక్, శ్రీ మురళి కృష్ణ , శ్రీమతి సరోజిని, చైత్ర వర్షిని ,భూసేకరణ కలెక్టరేట్ తహసిల్దార్ శాంతి, పర్యవేక్షకులు సీతారామయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## పోలీసుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం: నక్కా ఆనందబాబు

అమరావతి,జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: కొండపల్లి వెళ్లకుండా పోలీసులు నిరోధిస్తున్నారని ఏబీఎన్‌తో టీడీపీ నేత నక్కా ఆనందబాబు మండిపడ్డారు. పోలీసుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని నక్కా ఆనందబాబు అన్నారు. ఎన్ని అవరోధాలు కలిగించినా కొండపల్లి ప్రాంతాన్ని పరిశీలించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. దోపిడీ జరుగుతుంది కాబట్టే పరిశీలనకు వెళ్తున్నామని నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. బాక్సైట్ అక్రమాలు బయటపడుతాయని భయపడుతున్నారని ఆనందబాబు చెప్పారు. మరోవైపు టీడీపీ నిజనిర్ధారణ కమిటీ సభ్యులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఇంటికి వచ్చి గృహ నిర్బంధంలో ఉండాలని నిజనిర్ధారణ కమిటీ సభ్యులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఇంటి బయటకు రాకుండా తలుపులకు పోలీసులు నోటీసులు అంటిస్తున్నారు. విజయవాడలో బోండా ఉమ, గుంటూరులో నక్కా ఆనంద్ బాబు సహా పలువురు నేతలకు నోటీసులు ఇచ్చారు.

## గద్దె అనురాధకు సీటు..?

విజయవాడ, జూలై 30, :విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి వరుస విజయాలు దక్కించుకున్న టీడీపీ సీనియర్ నాయకుడు, వివాద రహితుడు అయిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్.. ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకొంటారనే గుసగుస పార్టీ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఆయన రాజకీయాల్లో ఉన్నారు. ఆయన సతీమణి అనురాధ కూడా రాజకీయంగా చక్రంతిప్పుతున్నారు. గతంలో గన్నవరం నుంచి ఎమ్మెల్యేగా కూడా గెలిచిన గద్దె రామ్మోహన్‌కు ప్రజల్లో మంచి గుర్తింపు, పట్టు ఉన్నాయి. ఎన్టీఆర్ ప్రభంజనం ఎదుర్కొని ఆయన గన్నవరంలో ఇండిపెండెంట్‌గా గెలిచారు. ఆ తర్వాత విజయవాడ ఎంపీగా కూడా గెలిచారు. టీడీపీలోనూ గద్దె రామ్మోహన్ రాజకీయాలకు స్పెషల్ మార్కులు ఉన్నాయి.అంతేకాదు.. 2019 ఎన్నికల్లో వైసీపీ సునామీ జోరుగా వీచినా..కూడా గద్దె రామ్మోహన్ విజయం దక్కించుకుని విజయవాడలో టీడీపీ పరువు నిలిపారు. అయితే.. కార్పొరేషన్ ఎన్నికల్లో తన వర్గానికి చంద్రబాబు ప్రాధాన్యం ఇవ్వలేదనే వాదన ఉంది. గద్దె రామ్మోహన్ భార్య అనూరాధ విజయవాడ మేయర్ రేసులో ఉన్నా వాళ్లను బాబు పట్టించుకోలేదు. ఇక ఇప్పుడు టీడీపీ తరపున జిల్లా మొత్తం మీద పార్టీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే అయినా కూడా ఆయనకు బాబు, లోకేష్ వద్ద గుర్తింపు లేదు. బాబు, లోకేష్ భజన గద్దె రామ్మోహన్ పెద్దగా చేయరన్న టాక్ కూడా ఉంది.అదే సమయంలో ఇప్పుడున్న వైసీపీ యువ నేతలతోనూ గద్దె రామ్మోహన్ పోటీ పడలేక పోతున్నారు. మరోవైపు టీడీపీలో గ్రూపు రాజకీయాలు.. ముఖ్యంగా విజయవాడలో ఆధిపత్య రాజకీయాలు గద్దె వైఖరికి భిన్నంగా ఉండడంతో ఆయన గత కొంత కాలంగా బయటకు కూడా రావడం లేదు. కేవలం చంద్రబాబు వచ్చినప్పుడో.. లేక.. వ్యక్తిగత అజెండా ఉంటేనో.. ఆయన బయటకు వస్తున్నారు. దీనికితోడు.. ఇటీవల గద్దె ఆరోగ్యం బాగా దెబ్బతిందని.. దీంతో ప్రత్యక్ష రాజకీయాలకు ఆయన గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నారని టీడీపీ వర్గాల్లో చర్చ సాగుతోంది.నియోజకవర్గంలోనూ ఆయన పర్యటించడం లేదు. అయితే.. వచ్చే ఎన్నికల్లో గద్దె రామ్మోహన్ తన సతీమణి అనురాధకు టికెట్ ఇప్పించుకునే అవకాశం ఉందని అంటున్నారు .అదే సమయంలో తనకు రాజ్యసభ సీటు కోసం ఆయన ప్రయత్నించే ఛాన్స్ లేకపోలేదని గుసగుస వినిపిస్తోంది.

# బివి ని సన్మానించిన తెలుగు యువత



గోనెగండ్ల జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఎమ్మిగనూరు మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి గారి నాయకత్వంలో మండల,గ్రామ నాయకుల ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ గోనెగండ్లలో బలోపేతం చేస్తామని తెలుగు యువత మండల అధ్యక్షుడు రంగస్వామినాయుడు అన్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనెగండ్ల తెలుగు దేశం పార్టీ మండల కమిటీలో మాకు అవకాశం ఇచ్చినందుకు బివి గారికి పూలవమాలతో సత్కరించామన్నారు.గోనెగండ్ల టీడీపీ మండల కమిటీలో అన్నీ సామాజిక వర్గాలతో పాటు యువతకు పెద్దపీట వేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.మాజీ మంత్రి వర్యులు,స్వర్గీయ బివి మోహన్ రెడ్డి మరియు ఆయన తనయుడు డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు.నేడు వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తప్ప నేటి వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఎక్కడ ఒక్క అభివృద్ధి పనులు జరగలేదని అన్నారు.మేము అధికారంలోకి వస్తే యువతకు ఉపాధి కల్పించి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న రెండు లక్షల యాభై వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నేడు యువతకు ప్రభుత్వం మొండి చేయి చూపిందన్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ శాఖల్లో ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు.తెలుగుదేశం పార్టీ హయాంలో యువతకు నిరుద్యోగ భృతి కింద వారికి రెండువేలు ఇచ్చే పథకాన్ని రద్దు చేసినా చేతకాని ప్రభుత్వంగా నిలిచిపోయింది అని అన్నారు.ప్రభుత్వానికీ చిత్తశుద్ధి ఉంటే నిరుద్యోగ భృతి యువతకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చినా వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్ గా మార్చిందని అన్నారు.ప్రభుత్వం చేతకాని తనం వల్ల రాష్ట్రం దివాలా తీసిందని అన్నారు.ప్రభుత్వ పథకాల్లో భాగంగా ప్రజలకు ప్రభుత్వం రూపాయి సంపాదన లేకుండా అప్పుగా తెచ్చి పథకాలు అమలు చేసి ఇస్తున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో మద్యం,ఇసుక మాఫియాలు చెలరేగుతున్నా ప్రభుత్వం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తోందని అన్నారు.సామాన్యులు ఇళ్ళు కట్టుకుందాం అంటే ఇసుక దొరకక నానా అవస్థలు పడుతున్నారన్నారు.అధికార పార్టీ నాయకుల అక్రమ ఇసుక మాఫియా యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారుల్లో బాధ్యతరహిత్యం కొరవడిందని అన్నారు. ఇసుక ఇప్పటికీ దొరక్క బ్లాక్ లో ఒక్క ట్రాక్టర్ 5 నుండి 6వేలు దాకా ఇసుక దందా నడుస్తోందన్నారు.జగనన్న ఇళ్ళ స్థలాలు ఇచ్చి నేడు మీరే కట్టుకోవాలి అని షరతులు విధించడం ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ఎంటో అర్థం అవుతుందన్నారు.ఇసుక దొరక్క,కరోన సమయంలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజలు నానావస్థలు పడుతూవుంటే ఇల్లు ఎలా కట్టుకుంటారని ప్రశ్నించారు.ప్రభుత్వానికి ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండు చేశారు.ప్రభుత్వ వేధింపులకు రాష్ట్రంలో ఉన్న ఉపాధి సంస్థలు మొత్తం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టె కంపెనీలు రాష్ట్రం వదిలి వెల్లుపోతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జిలాన్ బాషా, పూజారీ రంగస్వామి,టిఎన్ఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు నాగరాజు,టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు రమేష్ నాయుడు,టీడీపీ టౌన్ ఉపాధ్యక్షుడు పూజారీ లక్ష్మీకాంత్,ఐరన్ బండ బాషా,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు రాంపురం రఫీక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎదుటివారి కళ్ళలో ఆనందం చూడటమే మా లక్ష్యం: 2003 బ్యాచ్

గోనెగండ్ల జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: మండలకేంద్రమైన గోనెగండ్లలో పూర్వ విద్యార్థులు 2003 బ్యాచ్ పక్కవారికి సహాయం చెయ్యడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు ఎవరికైనా ఆపద వచ్చిందంటే మేమున్నాం అని ముందుకు వస్తున్నారు సహాయం చేస్తున్నారు మరొకరితో చేపిస్తున్నారు వివరాల్లోకి వెళ్తే గోనెగండ్ల ఉంటున్న మాబాషా కాల్లు చేతులు పడిపోయి మాటలు పోయినవి అతనికి ఎవ్వరు లేరు ఉన్న భార్య,కూడా భర్తకి కలు చేతులు పడిపోవడంతో భర్తను వదిలేసి పుట్టింటికి వెళ్ళింది ఇప్పుడు మా బాషా ఒంటరిగా ఉన్నాడు ఇది తెలుసుకున్న వలంటీర్ 2003 బ్యాచ్ వారికి సమాచారం అందించారు ఏదైనా సహాయం చెయ్యండి అని చెప్పగానే స్పందించిన పూర్వ విద్యార్థులు వెంటనే 5000 రూపాయలు ,100కేజీ ల బియ్యం ఇవ్వడం జరిగింది అలాగే అతనికి పిన్షన్ వచ్చేవిధంగా అన్ని ఏర్పాటు చేస్తాం అని అన్నారు ఇది తీసుకున్న మాబాషా కళ్ళల్లో ఆనందం వ్యక్తం చేశారు ప్రతి ఒక్కరు కూడా పక్కవారికి సహాయం చెయ్యాలి అని వారు తెలియచేస్తూన్నారు అందరూ కలిసికట్టుగా ముందుకు వస్తున్నారు వీరిని చూసి మిగతవారుకుడా ముందుకు రావాలని కోరారు.

## నందికొట్కూరులో వైసీపీలో భగ్గుమన్న విబేధాలు

కర్నూలు: జిల్లాలోని నందికొట్కూరులో వైసీపీ నాయకుల మధ్య విబేధాలు భగ్గుమన్నాయి. మున్సిపల్ సాధారణ సమావేశంలో పట్టణంలోని అక్రమ వెంచర్లపై రగడ జరిగింది. కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, కమిషనర్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. నందికొట్కూర్‌లో అక్రమ వెంచర్లపై వాగ్వాదం చెలరేగింది. దీంతో సమావేశం నుంచి చైర్మన్ సుధాకర్‌రెడ్డి బాయ్‌కాట్ చేసారు.

## సీనియర్ న్యాయవాది వట్టికూటి మృతి



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి : పొన్నూరు బార్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు వట్టికూటి సుబ్బారావు(95) శుక్రవారం ఉదయం 9 గంటలకు పొన్నూరు మండలం గోళ్లమూడిపాడు గ్రామంలోని ఆయన కుమారుడు శ్రీనివాసరావు ఇంటిలో మరణించారు. అంత్యక్రియలు శనివారం ఉదయం 9 గంటల సమయంలో గోళ్లమూడిపాడు గ్రామంలోని మహాప్రస్తానంలో జరుగుతాయని బంధువర్గాలు తెలిపారు. న్యాయవాది వృత్తిలో సుమారు 66 సంవత్సరాలు పని చేసి పొన్నూరు,బాపట్ల ప్రాంతాల్లో ప్రసిద్ధ న్యాయవాదిగా గుర్తింపు పొందారు. ఆయన మృతి పట్ల పలువురు న్యాయవాదులు,రాజకీయ, విద్యా, వాణిజ్య రంగాల ప్రముఖులు తమ తీవ్ర సంతాప సానుభూతులు తెలిపారు.

## ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్ అభ్యర్థుల ప్రమాణ స్వీకారం



ఏలూరు, జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్ అభ్యర్థుల ప్రమాణ స్వీకారం అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఆళ్ల నాని గారు... దెందులూరు శాసనసభ్యులు అబ్బయ్య చౌదరి గారు .. ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు దెందులూరు శాసనసభ్యులు కొట్టారు అబ్బయ్య చౌదరి గారు ప్రత్యేకంగా ఏలూరు నగర మేయర్ నూర్జహాన్ దంపతులను అభినందించారు.

## దేవినేని ఉమామహేశ్వరరావు అరెస్టు ను ఖండిస్తున్నాం:మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామజులై30ప్రజాపాలన: శుక్రవారం నాడు నందిగామ నియోజకవర్గ తెదేపా నేతలతో కలిసి కేంద్ర కారగారము రాజమండ్రి వద్ద మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యురాలు తంగిరాలసౌమ్య మాట్లాడు తూ నందిగామ కానివ్వండి మైలవరం కానివ్వండి దేవినేని ఉమామహేశ్వరరావుకి రెండు కళ్ళులాంటివన్నారుఎక్కడ కూడా దాడి చేసిన వారిని అరెస్ట్ చేయ లేదు.మరీ దాడిలో బాధితులను అరెస్టు చేయడం చాలా దారుణంఅన్నారు.ఎస్పీని సూటిగా ఒక్కటే అడుగుతున్నాము మీది ఒక ప్రత్యేక వ్యవస్థ రాజకీయాలకు సంబంధం లేదన్నారుకానీ మీరు రాజకీయా నాయకుల ఒత్తిడిలకు తలొగ్గి ఇవాళ ఈ తప్పుడు కేసులు పెట్టారన్నారు.ఎస్సి,ఎస్టీ చట్టం ఈ ప్రభుత్వానికి ఒక అస్త్రంగా ఉపయోగించుకుంటున్నారు.ప్రభుత్వ తప్పులను అవినీతిని ప్రశ్నిస్తే వారి పై ఎస్సి,ఎస్టీ కేసులు పెడుతున్నారు.ఇటువంటి చర్యలు పూర్తిగా ఖండిస్తున్నామన్నారుదేవినేని ఉమామహేశ్వరరావు గురించి రాష్ట్రంలో ప్రజలందరికీ తెలుసునన్నారుఆయన బాధ్యత కలిగిన వ్యక్తి.ఆయనకు అప్పగించిన ప్రతి పనిని కూడా చాలా బాధ్యతగా నిర్వహించారు. అందుకు నిదర్శనం పోలవరం, పట్టిసీమప్రాజెక్టులన్నారు.ఈ కార్యక్రమంలోతెదేపానేతలు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను అరికట్టాలి: విశాఖ నగర మేయర్

విశాఖపట్నం,ప్రజాపాలన ప్రతినిధి :– ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్వంతన సేవా సమితి రూపొందిన ప్లే కార్డ్స్ మరియు గోడ పత్రికను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న అత్యంత లాభసాటి వ్యాపారం విపరీతమైన పేదరికం లింగ వివక్షత మూఢాచారం సాంఘికంగా వర్గాల్లో స్త్రీలు పిల్లలు ఎక్కువగా బలవుతున్నారని వాపోయారు. ఈ అక్రమ రవాణా సాంఘిక దురాచారాన్ని అరికట్టాల్సిన బాధ్యత స్వచ్ఛంద సంస్థల పై ఉందని ఈ సమస్యపై అవగాహన శిబిరాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు అక్రమ రవాణాను అరికట్టేందుకు మానవ అక్రమ రవాణా బిల్లు .2021 ప్రవేశపెట్టిందని అన్నారు. వైజాగ్ ఎన్జీవో ఫారం చైర్మన్ నరవ ప్రకాశరావు మాట్లాడుతూ అన్నారు ప్రపంచవ్యాప్తంగా అక్రమ రవాణా బాధితుల్లో 28% బాలల్ని యూనిసెఫ్ తెలిపిందని అందువలన అక్రమరవాణా నిరోధం సంరక్షణ మరియు పునరావాసం అంశాలపై దృష్టి పెట్టాలని కోరారు ఈ యొక్క కార్యక్రమానికి సంతాన సేవాసమితి సభ్యులు డాక్టర్ ప్రమీల పీటర్ డాక్టర్ అన్నా ప్రజ్ఞ కుమార్ వైయస్సార్ సిపి సిటీ ప్రెసిడెంట్ వంశీకృష్ణ శ్రీనివాస్ కార్పొరేటర్ లు కందుల నాగరాజు ఊరికిటి నారాయణరావు సాదిక్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 31, జులై 2021


## పిల్లల అక్రమ రవాణాను అరికడదాం

బయటకు వెళ్ళిన బాలికలు, మహిళలు, పిల్లలు, యువకులు ఇంటికి రాలేదని, ''మిస్సింగ్'' అయ్యారనే మాటలు తరచూ వింటూ, చూస్తూనే ఉంటాం. ఇలా మిస్సింగ్ అయిన వారిలో చాలా మంది అక్రమ రవాణాకు గురవుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఎవరినైనా డబ్బు ఆశ చూపి బలవంతంగా, మోసపూరితంగా శారీరక ప్రయోజనాలు కోసం, వెట్టిచాకిరి చేయించేందుకు వాడుకోవడాన్ని మానవ అక్రమ రవాణాగా పరిగణించాలని ఐక్యరాజ్యసమితి తెలిపింది. ఇలా అక్రమ రవాణా బారిన పడుతున్న వారిలో ఎక్కువ మంది మహిళలు, బాలికలు, పిల్లలే. మన దేశంలో 2018లో 5264 మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. వీరిలో 64 శాతం స్త్రీలు, 18 సంవత్సరాలు నిండనివారు అధికం. ఎక్కువగా బీహార్, మహారాష్ట్ర, తెలంగాణ, జార?ండ్, ఎ.పి, ఒడిషా తదితర రాష్ట్రాల వారే. అధిక శాతం యస్.సి, యస్.టి, వెనుకబడిన వర్గాలకు చెందినవారిగా నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తెలిపింది. పేదరికంతో బతుకు తెరువు కోసం వలసలు వెళ్లినప్పుడు మధ్యవర్తులు మోసం చేస్తున్నారు. యుద్ధాలు, కరువు కాటకాలు, పకృతి వైపరిత్యాల శరణార్థులు, వలసదారులు ఈ అక్రమ రవాణా బారిన పడుతున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలని, త్వరగా డబ్బు సంపాదించి ధనికులుగా మారాలని, రంగుల కలలు కంటూ కొంతమంది ముక్కుపచ్చలారని బాలికలు, ప్రేమ పెళ్ళిళ్ళు పేరుతో కొంతమంది మోసగాళ్ళ చేతికి చిక్కి, వ్యభిచార కూపం లోకి నెట్టవేయుబడుతూ భవిష్యత్తు అంధకారం చేసుకుంటున్నారు. పురుషులు, బాలురు గనులు, ప్రమాదకరమైన పరిశ్రమల్లో పనిచేసేలా బలవంతంగా నెట్టబడుతున్నారు. అధికారుల అవినీతి, చట్టాలు పటిష్టంగా అమలు కాకపోవడంతో మానవ అక్రమ రవాణా అంతకంతకూ పెరిగిపోతోంది. ముఖ్యంగా ఈ కోవిడ్ సమయంలో మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి వారిని లైంగిక దోపిడీ, వ్యభిచారం, భిక్షాటన, బలవంతపు వివాహాలు, దత్తతలు, వెట్టిచాకిరి, అవయవాల దోపిడీ...రూపంలో పెద్ద వ్యాపారం సాగుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా అక్రమ రవాణా బాధితుల్లో 28 శాతం పిల్లలు వున్నట్లు ''యునిసెఫ్'' తెలిపింది. సబ్-సహారా ఆఫ్రికా, మధ్య ఆసియా, దక్షిణ ఆసియా, మధ్య అమెరికా, కరేబియన్ దీవుల నుంచి ఈ అక్రమ రవాణా ఎక్కువగా ఉంటుందని నివేదికలు చెబుతున్నాయి. మానవ అక్రమ రవాణాలో దక్షిణ ఆసియా ప్రాంతం 2వ స్థానంలో ఉండడం ఆందోళన కలిగిస్తుంది. అక్రమ రవాణాకు గురైన మహిళలు మానసిక, శారీరక అనారోగ్యాలకు గురవుతూ ముఖ్యంగా పి.టి.యస్.డి వ్యాధి, డిప్రెషన్, ఆందోళన, హెచ్.ఐ.వి, టి.బి తో బాధపడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మూత్రపిండాల మార్పిడిలో 5-10 శాతం ఈ అక్రమ రవాణా బాధితుల నుండి గ్రహిస్తున్నట్లు తెలియవచ్చింది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ.యల్.ఓ) నివేదిక ప్రకారం 21 మిలియన్ల మంది నిర్బంధ కార్మికులుగా పనిచేస్తున్నారు. భారతదేశ దేశం నుంచి అక్రమ రవాణాకు గురైన మహిళలను మస్కట్, గల్ఫ్, అరబ్ దేశాలకు ఎగుమతి చేసి, వేశ్యావృత్తి లోకి దించుతున్నారు. వీరిలో 20 శాతం మంది 16-18 వయస్కులు, 16 శాతం మంది 14 సంవత్సరాలు లోపు వారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 150 బిలియన్ల డాలర్ల మేరకు వ్యాపారం జరుగుతున్నట్లు ఐ.యల్.ఓ చెప్తున్న వివరాలు విస్మయానికి గురిచేస్తున్నాయి. మన దేశంలో 95 శాతం మంది మైనర్లు, మైనార్టీలు యస్.టి, యస్.సి, వెనుకబడిన వర్గాల వారు బలవుతున్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం, 13-16 సంవత్సరాల మధ్య వచ్చే శారీరక మార్పుల పట్ల తగిన అవగాహన లేకపోవడం, సామాజిక మాధ్యమాల ప్రభావం, చెడు స్నేహాలు, బాలబాలికలు ఆకర్షణలకు గురవటం, ఒంటరి మహిళలు ఆదరణ కోసం వేల సంఖ్యలో మోసపోతుంటే, పదుల సంఖ్యలోనే కేసులు నమోదు చేస్తున్నారు. ''ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రివెన్షన్'' చట్టం కింద కేసులు నమోదు చేయకుండా, ఎక్కువ కేసులు సి.ఆర్.పి.సి ఐ.పి.సి 366 ఏ తదితర సెక్షన్ల కిందే అక్రమార్కులపై నమోదు చేయటం వల్ల వీరి వెనుక ఉన్న అసలు నేరగాళ్లు తప్పించుకుంటూ, తక్కువ శిక్షలతో బయటపడుతున్నారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు మరింత కఠిన చట్టాలు చేయాలని 2017లో ''బచపన్ బచావో ఆందోళన్ (బి.బి.ఎ)'' సంస్థ, ఇతర పౌర సమాజ సేవ సంస్థలు పది లక్షల మందితో ''మేము అమ్ముబడటానికి కానీ, మోసపోవడానికి కానీ సిద్ధంగా లేం' అనే నినాదంతో పాదయాత్ర చేసి చైతన్యం కలిగించాయి. కోవిడ్ సమయంలో ఈ సంస్థ, ఇతరుల సహకారంతో 9000 మందిని అక్రమ రవాణా ఊబిలో చిక్కుకోకుండా కాపాడింది. కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ (డబ్ల్యూ.సి.డి) అక్రమ రవాణాను అరికట్టేందుకు ''మానవ అక్రమ రవాణా బిల్లు-2021'' ప్రవేశపెట్టింది. ఇది ఏమేరకు ఉపయోగపడుతుందో చూడాలి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 ప్రకారం అక్రమ రవాణా నేరం. ఆర్టికల్ 24 ప్రకారం వెట్టిచాకిరి చేయించ కూడదు. అంతేకాకుండా 1956 నుండి 2021లో భారత ప్రభుత్వం అనేక చట్టాలు చేసింది. అయితే అమలులో అలసత్వం వల్ల అనుకున్న లక్ష్యాన్ని చేరటంలేదు. బాధితులకు సరైన న్యాయం జరగక, మురికి కూపం లోనే చీకటి జీవితాన్ని అనుభవిస్తున్నారు. మానవ హక్కులు కనుచూపుమేరలో కనుపడటంలేదు. సరైన బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం వల్ల బాధితులకు పునరావాసం, రక్షణ కరువవుతోంది. సి.బి.ఐ నివేదిక ప్రకారం ఒక కోటి ఇరవై లక్షల మంది భిక్షగాళ్ళు, వ్యభిచారులు, బాల కార్మికులు, మాదకద్రవ్యాల మాఫియాగా మారారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కరీంనగర్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, రాయలసీమ నాలుగు జిల్లాలు, ప్రకాశం నుంచి అక్రమ రవాణా ఎక్కువగా వున్నట్లు తెలుస్తోంది. ఈ కోవిడ్ కాలంలో ఉపాధి అవకాశాలు లేక, మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోతున్నారు. కుటుంబ కలహాలు, అధిక వడ్డీలు కట్టలేక జీవితం దుర్భరం అవుతున్న కారణంగా వలస బాటపట్టి కొన్ని సందర్భాల్లో మోసాలకు గురవుతున్నారు. కుటుంబ సభ్యులు తమ పిల్లల ఆలోచనలు, దైనందిన కార్యక్రమాలను కనిపెడుతుండాలి. 1098 చైల్డ్ లైన్, 100 పోలీసు హెల్ప్ లైన్, దిశ యాప్, దిశ, నిర్భయ చట్టాల ద్వారా రక్షణ, భద్రత పొందాలి. జువైనల్ చట్టం, ఐ.టి, ఇమ్మోరల్ ట్రాఫికింగ్, బాల కార్మిక నిర్మూలన చట్టాలను పక్డబందీగా అమలు చేయాలి. జాతీయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ ''యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ కమిటీ''లు ఏర్పాటు చేశారు. ఇవన్నీ మరింత చురుకుగా పనిచేయాలి. ముఖ్యంగా బాలికలు చదువుకోవాలి. ప్రలోభాలకు గురి కాకూడదు. పోలీసు, న్యాయ సలహాలు తీసుకున్నాకనే విదేశాలకు ఉపాధి, ఉద్యోగం, చదువులు కోసం వెళ్ళాలి. షాహీన్, ప్రజ్వల, మై ఛాయిస్, రెడ్స్...వంటి స్వచ్ఛంద సంస్థలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు అందిస్తున్నాయి. ఈ అక్రమ రవాణా బాధితుల కన్నీటి వెతలు, శారీరక మానసిక గాయాలు చివరికి వారిని జీవచ్ఛవంలా మారుస్తూ...జీవితాన్ని, భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అప్రమత్తత, చట్టాలే రక్ష!

# స్కూళ్లు తెరవడానికి సన్నద్ధం కావాలి

భారతదేశంలో కరోనా థర్డ్ వేవ్ భయాల నేపథ్యంలో స్కూళ్లను తెరవాలా? వద్దా? అనే దానిపై నేడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇటీవల ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పాఠశాలలను ప్రారంభించడం రాష్ట్రాల ఇష్టమని తెలిపింది. చిన్నారులపై కొవిడ్ పెద్దగా ప్రభావం చూపించకపోవచ్చని, అయితే పిల్లలు వ్యాప్తి కారకులుగా మారవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. ఇక ఉపాధ్యాయులను ప్రయార్టీ గ్రూప్ కింద చేర్చి టీకా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించింది. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 తర్వాత నుంచి స్కూళ్ళలో బౌతిక తరగతులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నది. ముందస్తుగా ఉపాధ్యాయ సిబ్బందికి, బోధనేతర సిబ్బంది, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, శానిటరీ సిబ్బంది వ్యాక్సినేషన్ వివరాలు సేకరించింది. ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్కూళ్ళలో పనిచేసే సిబ్బంది అందరూ స్కూళ్ళు తెరిచే లోగా తప్పని సరిగా కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలని విద్యాశాధికారులు ఇప్పటికే పలు మార్లు ప్రకటనలు చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది వ్యాక్సిన్ వేసుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. తీవ్ర సంక్షోభంలో విద్యా సంస్థలు : కరోనా నేపథ్యంలో స్కూళ్ళు గత కొద్ది నెలలుగా మూసివేయడంతో చిన్నచిన్న ప్రైవేటు స్కూళ్లు తీవ్ర సంక్షోభంలో పడ్డాయి. భారతదేశంలో దాదాపు సగం మంది విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ పాఠశాలల్లో పనిచేసే టీచర్ల ఉపాధి, విద్యార్థుల ప్రమాణాలను కూడా కరోనా దెబ్బతీసిందని ఇటీవల సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ (సీ.ఎస్.ఎఫ్) అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడయ్యింది. ఈ సర్వే ప్రకారం స్కూళ్ల ఆదాయం కనీసం 20 నుంచి 50శాతం వరకు పడిపోయిందని, గతంలో మాదిరిగా పేరెంట్స్ ఫీజులు కట్టలేకపోవడంతో స్కూళ్లకు ఆర్థిక ఇబ్బందులు పెరిగాయని, ప్రస్తుత విద్యా సంవత్సరంలో కొత్త అడ్మిషన్లు 55శాతం స్కూళ్ళలో తగ్గాయని ఈ సర్వేలో తేలింది. దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ సర్వే నిర్వహించగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ తదితర రాష్ట్రాలు ఇందులో ఉన్నాయి. ప్రైవేటు స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్లలో కనీసం 55శాతం మందికి స్కూళ్ళ యాజమాన్యాలు జీతాల్లో కోతలు విధించాయి. అధికంగా ఫీజులు వసూలు చేసే ప్రైవేట్, కార్పోరేట్ స్కూళ్లలో కూడా 37శాతం మంది టీచర్లకు జీతాలు ఇవ్వడం ఆపేశారు. తక్కువ ఫీజులు వసూలు చేసే స్కూళ్లలో 65శాతం మంది టీచర్లకు వేతనాలు చెల్లించడం ఆపేశారు. కరోనా నేపథ్యంలో అనేక కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ స్కూళ్లు ఏమాత్రం ఫీజులు తగ్గించలేదని కనీసం 70శాతం మంది విద్యార్థుల తల్లిదండ్రులు సర్వేలో తెలిపారు. ఆన్‌లైన్ క్లాసుల వల్ల కంప్యూటర్లు, ఇతరత్రా సౌకర్యాలు సమకూర్చుకోవడంతో తమకు ఖర్చులు పెరిగాయని 25శాతం మంది తల్లిదండ్రులు పేర్కొన్నారు. మొత్తంగా చూస్తే పిల్లల చదువుల మీద పెట్టే ఖర్చు పెరిగిందని 15శాతం మంది తల్లిదండ్రులు తెలిపారు. ఐక్యరాజ్యసమితికి చెందిన యునిసెఫ్ కూడా ప్రైవేటు స్కూళ్లపై కరోనా ప్రభావాన్ని అధ్యయనం చేసింది. అడ్మిషన్లు లేకపోవడంతో ఇప్పటికే చిన్నచిన్న ప్రైవేటు స్కూళ్లు వేల సంఖ్యలో మూతపడ్డాయని యునిసెఫ్ నివేదిక పేర్కొంది. ఇంకా చాలా స్కూళ్లు మూత పడటానికి సిద్ధంగా ఉన్నాయని వెల్లడించింది. ఇలాంటి స్కూళ్లలో పనిచేసే ఎంతోమంది టీచర్లకు ఉద్యోగాలు పోయాయని తెలిపింది. జీతాల్లో కోతలు పడ్డవారు, అసలు వేతనాలే పొందని టీచర్లు కూడా అధికంగానే ఉన్నారని వెల్లడించింది. ఆన్‌లైన్ క్లాసులు పెట్టడంలో ఈ స్కూళ్లు ఇబ్బందులు పడుతున్నాయని, ఫలితంగా విద్యార్థులు కూడా నష్టపోతున్నారని పేర్కొంది. మళ్లీ సాధారణ పరిస్థితులు వచ్చే సమయానికి ఈ విద్యార్థుల్లో ప్రమాణాలు బాగా దిగజారవచ్చని యునిసెఫ్ తెలిపింది. తెలంగాణలో 56.17శాతం మంది విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. కరోనా నేపథ్యంలో అనేక మంది ప్రైవేటు టీచర్లు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను వెతుక్కున్నారని సిఎస్ఎఫ్ నివేదిక పేర్కొంది. వ్యవసాయ పనులు, ఉపాధి హామీ పథకం, కూలి పనుల ద్వారా కొందరు టీచర్లు ఉపాధి పొందుతున్నారని తెలిపింది. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో జాతీయ స్థాయిలో మార్గనిర్దేశం కూడా కొరవడింది. ఫీజుల విషయంలో రాష్ట్రాలు వేటికవే నిర్ణయాలు తీసుకుంటున్నాయి. పిల్లల్లో దిగజారిన విద్యా ప్రమాణాలు : ప్రైవేటు పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు కూడా ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి మూడో తరగతి వరకే పాఠశాలలో చదివాడు. కొవిడ్ వల్ల ఇంటిలో ఉంటూనే ఒక తరగతి పైకి వచ్చేశారు. ఈ ఏడాది మరో తరగతి కూడా ఇంటి దగ్గర నుంచే ఆరంభమైంది. మూడు చదివేవాళ్లు ఐదుకు, నాలుగు చదివే వాళ్ళు ఆరవ తరగతికి స్కులుకి పోకుండానే ప్రమోట్ అయ్యారు. ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించినా అవి ఒకటి నుంచి ఐదు వరకు ఉండే ప్రాథమిక స్థాయి విద్యార్థులకు దేనికీ పనికి రావడం లేదని అధికారులు, ఉపాధ్యాయులే చెబుతున్నారు. స్మార్ట్‌ఫోన్లలో నిర్వహించే ఆన్‌లైన్ తరగతులకు అనేక ఇబ్బందులు ఎదురవుతుండడంతో పెద్ద తరగతుల విద్యార్థులకే కష్టతరంగా మారుతోంది. ప్రస్తుతం తరగతులు పైకి వెళ్లినా అధికశాతం మంది విద్యార్థులు మాత్రం కొవిడ్‌కు ముందున్న విద్యా ప్రమాణాల్లోనే ఆగిపోయారు. వాటినీ ప్రస్తుతం మరచిపోతున్నారు. ఆన్లైన్ విద్యతో దుష్ప్రభావాలు : ప్రస్తుతం స్మార్ట్‌ఫోనే విద్యార్థులకు లోకంగా మారింది. చాలా మంది విద్యార్థులు ఆన్‌లైన్ తరగతుల పేరుతో అదేపనిగా ఫోన్‌తోనే గడుపుతున్నారు. తరగతులకు మధ్యలో వచ్చే ఖాళీ సమయం, సాయంత్రం తర్వాత కూడా ఫోన్‌లో ఆటలు, వీడియోలు చూసుకుంటున్నారు. దీంతో పూర్తిగా ఫోన్‌కు బానిసలుగా మారిపోతున్నారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీంతో విద్యార్థుల మెదడుపై తీవ్ర ప్రభావం పడి మతిమరుపు, మొండితనం వంటివి వచ్చేస్తున్నాయి. తల్లిదండ్రుల్లోనూ చాలా మంది స్మార్ట్‌ఫోన్ గురించి పెద్దగా తెలియని వాళ్లున్నారు. అధిక శాతం ఆన్‌లైన్ తరగతుల కోసమే ఫోన్లను కొన్నారు. ఇలాంటి ఇళ్లలో విద్యార్థులకు పూర్తిగా అడ్డులేకుండా పోతోంది. ఏడాదిన్నర కాలంలో విద్యార్థుల్లో రోజువారీ దినచర్య పూర్తిగా గాడి తప్పింది. ఉదయాన్నే లేవడం, పాఠశాలకు బయలుదేరి వెళ్లడం, సమయానికి తినడం, త్వరగా నిద్రపోవడం లాంటి రోజువారీ దినచర్య ఇప్పుడు లేదు. నచ్చిన సమయానికి నిద్రపోవడం, లేవడం, సమయానికి తినకపోవడం వంటి వాటితో విద్యార్థుల్లో ఒకరకమైన నిర్లక్ష్యం పెరిగిపోయిందని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆన్‌లైన్ తరగతులు అయిపోగానే వారిని స్మార్ట్‌ఫోన్ నుంచి విడదీయాల్సిన అవసరం ఉంది. ఆన్‌లైన్ తరగతుల విషయంలో విద్యార్థులపై సరైన పర్యవేక్షణ లేకుండా పోయింది. వారికి ఓ స్మార్ట్‌ఫోన్‌ను ఇచ్చేసి చాలా మంది వదిలేస్తున్నారు. వాళ్లు తరగతులు వింటున్నారా లేక మరేదైనా చేస్తున్నారా అనే పర్యవేక్షణ ఉండడం లేదు. ఈ విషయంలో తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రతి రోజూ ఉదయాన్నే విద్యార్థికి సంబంధించిన ఆన్‌లైన్ తరగతులు ఏ సమయంలో ఉంటున్నాయి, ఎప్పుడెప్పుడు ఖాళీ ఉంది, ఎప్పుడు ముగుస్తాయన్న విషయాలను కచ్చితంగా తల్లిదండ్రులు తెలుసుకోవాలి. ఏ రోజుకు ఆరోజు ఉపాధ్యాయులు ఏం నేర్పించారు, వీరికి ఏం వచ్చిందనేది అడిగి తెలుసుకోవాలి. ఖాళీ సమయంలో వారు స్మార్ట్‌ఫోన్‌లో ఇతర వీడియోలు చూస్తూ గడపడం వంటివి నివారించాలి. ప్రస్తుతం ఆన్‌లైన్ తరగతుల వల్ల విద్యార్థులు ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రులకే దగ్గరగా ఉంటున్నారు. గత ఏడాదిన్నరగా ఇంటిలోనే ఉంటున్న చిన్నారులను తిరిగి గాడిలో పెట్టే అవకాశం తల్లిదండ్రులకే ఉంది. ప్రధానంగా ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థుల్లో తిరిగి పూర్వపు స్థితిని తీసుకొచ్చేందుకు తల్లిదండ్రులు కొద్దిగా శ్రమించాల్సిన అవసరం ఉంది. వారిలో ఉత్తేజం నింపేలా, ప్రతి రోజూ పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలను వివరించడం, తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో అక్షరాలు, పదాలు, వాక్యాలను రాయిస్తూ ఉండాలి. ఆన్‌లైన్ తరగతులైనప్పటికీ వారిని సమయానికి నిద్రలేపడం, సరిగ్గా తరగతులకు హాజరయ్యేలా చేయడం వంటివి అలవాటు చేయాలి. చాలా మంది విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకు మధ్యలో రావడం, కొంత మంది మొదటి పిరియడ్‌ను వదిలేసి రెండో దాని నుంచి హాజరవుతున్నారని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. దీనిని నివారించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉంది. ప్రవర్తనలో బాగా మార్పులొస్తున్నాయి. ప్రస్తుతం పిల్లలు ప్రతి విషయానికి చిరాకు పడడం, అరవడం, తల్లిదండ్రుల మాట వినకపోవడం వంటి సమస్యలే ఉంటున్నాయి. రోజువారీ దినచర్య బాగా దెబ్బతినడం, సరైన శారీరక ఆటలు లేకపోవడంతో మానసికంగా బాగా ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రాథమిక స్థాయి విద్యార్థులను ఉత్తేజ పరిచేలా ఆన్‌లైన్ తరగతులు విభిన్నంగా ఉండాలి. అలా కాకుండా వారికి విసుగు తెప్పించేలా పాఠాలను చెప్పుకుంటూ వెళ్లడం వల్ల ఉపయోగం ఉండదు. వారికి ఆసక్తిగా ఉండే విధానంలో బోధన జరగాలి. కొత్త కొత్త విషయాలను వారికి చెప్పాలి. తల్లిదండ్రులు కూడా వారిపై కొంచెం శ్రద్ధ పెట్టాలి. స్కూళ్లకు పంపడానికి తల్లిదండ్రులు విముఖత : భావి భారత పౌరుల చదువులు వ్యాక్సినేషన్‌పై ఆధారపడ్డాయి. కరోనా భయాలు తొలగక పోకపోవడంతో పిల్లలను స్కూలుకు పంపేందుకు తల్లిదండ్రులు తటపటాయిస్తున్నారు. మరోవైపు వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తే పిల్లలకు ఎప్పుడు టీకా ఇవ్వాలనే అంశంపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పిల్లలను స్కూళ్లకు పంపడం, టీకాలు ఇవ్వడంపై భారతీయుల ఆలోచణ ధోరణిని తెలుసుకునే ప్రయత్నం లోకల్‌సర్వే సంస్థ చేసింది. అందులో పలు కీలక అంశాలు వెల్లడయ్యాయి. పిల్లలను బడులకు పంపడం, టీకాలు ఇవ్వడంపై తల్లిదండ్రుల అభిప్రాయం తెలుసుకునేందుకు లోకల్ సర్కిల్స్ సంస్థ 1, 789 మంది తల్లిదండ్రు అభిప్రాయాలు సేకరించి విశ్లేషించింది. విద్యాసంస్థలు ఎప్పుడు ప్రారంభమైన పిల్లలను చదువుకునేందుకు పంపిస్తామని 26 శాతం మంది తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. జిల్లాలలో పూర్తిగా కోవిడ్ కేసులు తగ్గిపోయినప్పుడే తమ బిడ్డలను విద్యాసంస్థలకు పంపిస్తామని 15 శాతం మంది పేరెంట్స్ తెలిపారు. తాము నివాసం ఉండే జిల్లాతో పాటు పొరుగు జిల్లాలలో కూడా జీరో కరోనా కేసులు నమోదయితేనే తమ వాళ్లను స్కూళ్లు, కాలేజీలకు పంపిస్తామని 24 శాతం మంది కుటుంబ పెద్దలు వెల్లడించారు. తమ పిల్లలకు టీకాలు అందించేంత వరకు బడులు, కాలేజీలకు పంపబోమంటూ 33 శాతం మంది తల్లిదండ్రులు తేల్చి చెప్పారు. కేవలం 2 శాతం మంది మాత్రమే ఎటూ తేల్చుకోలేకపోతు న్నామన్నారు. పిల్లలకు వ్యాక్సిన్ వేయించే విషయంపై ఇటీవల తెలంగాణకు చెందిన 1600ల మంది నుంచి శాంపిల్స్ సేకరించి విశ్లేషించగా ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. సెప్టెంబరు నాటికి పిల్లలకు వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తే పిల్లలకు వ్యాక్సిన్ వేయిస్తామని 49 శాతం మంది తల్లిదండ్రులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. పిల్లలకు వ్యాక్సిన్ వేసే విషయంలో ఒకటి నుంచి మూడు నెలల సమయం వరకు వేచి చూస్తామంటూ 31 శాతం మంది తల్లిదండ్రులు తెలిపారు. 14 శాతం మంది తల్లిదండ్రులు ఈ ఏడాది తమ పిల్లలకు అసలు వ్యాక్సిన్ వేయించబోమని తేల్చి చెప్పారు. పిల్లలకు వ్యాక్సిన్ వేసే విషయంలో ఇంకా ఏమీ తేల్చుకోలేదని 6 శాతం మంది తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. పిల్లలను బడికి పంపే విషయంలో దేశవ్యాప్తంగా తల్లిదండ్రుల నుంచి 10,828 శాంపిల్స్ సేకరించగా మెజారిటీ తల్లిదండ్రులు తమ పిల్లను బడికి పంపేందుకు రెడీగా లేమని వెల్లడించారు. తాము నివసించే జిల్లాలో కరోనా కేసులు జీరోకు రావడం లేదా పిల్లలకు టీకాలు అందివ్వడం జరిగితేనే తమ బిడ్డలను కాలేజీ, స్కూళ్లకు పంపిస్తామని 76 శాతం మంది తల్లిదండ్రులు ఘంటాపథంగా తేల్చి చెప్పారు. సెకండ్‌వేవ్ ప్రారంభానికి ముందు పిల్లలను బడికి పంపేందుకు దేశ వ్యాప్తంగా 69 శాతం మంది తల్లిదండ్రులు రెడీగా ఉండగా ఇప్పుడా సంఖ్య 20 శాతానికే పరిమితమైంది. ఇక సెప్టెంబరులోపు వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తే తమ పిల్లలకు టీకా ఇప్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు 65 శాతం మంది తల్లిదండ్రులు తెలిపారు. ఏది ఏమైనా ఆన్లైన్ విద్య కొనసాగడం విద్యార్థుల విద్యాభివృద్ధికి సరైనది కాదు. ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి, మానసిక ఆరోగ్యం దెబ్బతినవచ్చు. కాబట్టి కోవిడ్ ప్రోటోకాల్ పాటిస్తూ స్కూళ్ళలో బౌతిక తరగతులు నిర్వహించడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. స్థానికంగా కరోనా కేసులును బట్టి విద్యా సంస్థలు నిర్వహించుకునేలా జిల్లా, మండల, గ్రామ స్థాయిలో వైద్య సిబ్బంది, విద్యాశాఖాధికారులు సమన్వయంతో విద్యా సంస్థలు నడిచేలా చేయాలి. ప్రతి విద్యా సంస్థకి ఆరోగ్య సిబ్బందిని కేటాయించి వారిచే తరచుగా పర్యవేక్షణ చేయిస్తూ విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడుతూ విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలి.


**- వాసిలి సురేష్**
**9494615360**

# ఉపాధి కోసం చెరువులు దగ్గర పనులకు వచ్చిన ఆరుగురు ఒడిషా వలస కార్మికుల మృతి

**ప్రమాదం స్థలాన్ని పరిశీలించిన సీపీఎం రేపల్లె డివిజన్ కార్యదర్శి సీహెచ్.మణిలాల్**

**50లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సీపీఎం, సీఐటీయూ నేతలు డిమాండ్**



రేపల్లె, ప్రజాపాలన ప్రతినిధి : నియోజకవర్గ పరిధిలో రొయ్యల చెరువుల దగ్గర పనిచేయించటం కోసం ఇతర రాష్ట్రాలు నుంచి వలస కార్మికులను మధ్యవర్తులు తీసుకువస్తున్నారు.కానీ ప్రమాదలు జరగకుండా వారికి నివాస సదుపాయాలు ఏర్పాటు చేయటం లేదని ఇలాంటి ఘటనలని బట్టి అర్థం చేసుకోవచ్చు,మొదట ఇక్కడ విద్యుత్ షాక్ అని అన్నారు,కానీ విద్యుత్ శాఖ వాళ్లు ఇక్కడ ఎటువంటి విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉన్నట్లు లేదు అంటున్నారు,ఇక్కడ పరిస్థితులు చూస్తే షేడ్స్ లో బ్లీచింగ్,ఇతర కెమికల్స్ ఉన్న చోట కార్మికులు నివాసం ఉంది,ప్రమాదవశాత్తు ఆరుగురు కార్మికులు బయటకు రాలేక మృతి చెందారు,కానీ అర్ధరాత్రి చెరువు గట్టుపై నిద్రిస్తున్న సమయంలో విద్యుత్ వైర్లు తెగిపడి ఈ ప్రమాదం జరిగినట్లు ముందు సమాచారం బయటికి వచ్చింది తీరా చూస్తే ఒకే గదిలో 6 గురు సజీవ దహనం అవ్వటం జరిగింది.ఈ ఘట్టన పై పోలీసులు పారదర్శకంగా ప్రమాదానికి కారణాలు విచారించాలి,వేరే రాష్ట్రం కార్మికులు అయినప్పటికీ ఆంధ్ర రాష్టంలో ప్రమాదం జరిగిన నేపథ్యంలో బాధిత కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి, స్థానిక జిల్లా కలెక్టర్ ప్రమాదం జరిగిన ఆక్వాసాగు యాజమానితో చర్చించి నష్టం పరిహారం ఇప్పించాలి.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎక్స్ గ్రేషియా ప్రకటన విడుదల చేయాలని అన్నారు.ఈ వలస కార్మికులు వివరాలు సంబంధిత కార్మిక శాఖ,లేదా మత్సశాఖ అధికారులు వద్ద కూడా లేకపోవడం అంటే కార్మికులు పిట్టల్లా చనిపోయిన వారి భద్రత ఎవరు చూడాలని అన్నారు.ఇప్పటికయినా రేపల్లె నియోజకవర్గ పరిధిలో చెరువుల సాగు వద్ద ఇతర రాష్ట్రాలు వలస కార్మికులు పేర్లు నమోదు చేసి వారికి సరియైన సదుపాయాలు వారి జీతాలు సక్రమంగా అందేవిదంగా చూడాలని అన్నారు,ఇటువంటి ఘట్టనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన పై ప్రభుత్వ శాఖలో పలు అధికారులు కార్మిక శాఖ,మత్స శాఖ, తహసీల్దార్ సంబంధిత అధికారులుతో ఎక్సగ్రేషియా గురించి చర్చించినప్పటికి ఇంకా ఏమి నిర్ణయం జరగలేదు అని కొని శాఖలు అధికారులు ఈ ప్రమాద ఘటన మాకు సబందం లేదు అంటున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రమాదం జరిగిన ఘటన ప్రదేశాన్ని పరిశీలించిన సీపీఎం,సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు .

# గొప్పలు బారెడు... చేతలు మూరెడు.. వైసిపి ప్రభుత్వం తీరు

## విద్యా దీవెన లో విద్యార్థులను దగా చేస్తున్న వైసీపీ ప్రభుత్వం
## పథకాలు అమలు చేయలేక ప్రభుత్వం అగచాట్లు
## రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు



కొత్తపేట ప్రజాపాలన పతినిధి: నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు తరాలకు నాంది అన్న ఆలోచనతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదిశగా ఆలోచన చేసేవారు. పేద విద్యార్థులకు విదేశీ విద్యను ఇంటర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేశారు. విద్యార్థులకు ఎంతో మేలు చేసే ఈ పథకాలన్నీ వైసిపి ప్రభుత్వం రద్దు చేసి విద్యార్థులను దగా చేస్తుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు విమర్శించారు. కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో బండారు స్వగృహం వద్ద పార్టీ శ్రేణులు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో విలేకరులతో బండారు మాట్లాడుతూ విద్యను అందరూ అభ్యసించాలని పేద విద్యార్థులకు సహాయపడే ఫీజు రియంబర్స్మెంట్ లో వైసిపి ప్రభుత్వం కోత విధించిందని నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో 16 లక్షల మందికి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందిస్తే ఇప్పటి వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వం 10. 97 లక్షల మందికి ఫీజు రియంబర్స్మెంట్ ను కుదించింది.అందువలన ఐదు లక్షల మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ దూరమయ్యారు. ప్రైవేట్ ఎయిడెడ్ , అన్ ఎయిడెడ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్య దీవెన నిలిపివేశారు. దీనివలన పలువురు ఎస్సీ ,ఎస్టీ ,బిసి ,ఓసి పేద విద్యార్థులు నష్టపోయారని అన్నారు. ఉన్నత విద్య కోసం గత సంవత్సరం 2.270 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరానికి గాను రూ 1.9 70 కోట్లు కేటాయించి రూ 300 కోట్లు ప్రభుత్వం కోత పెట్టింది. రాష్ట్ర భవిష్యత్తుకు మూలాధారమైన విద్యారంగానికి అవసరమైన రీతిలో నిధులు కేటాయించడం లేదు గానీ ప్రచార ఆర్భాటాలకు మాత్రం రూ. 5 కోట్లు ఖర్చు చేస్తున్నారని గొప్పలు బారెడు చేతలు మూరెడు అన్నట్లుగా వుందని బండారు ఎద్దేవా చేసారు. పేద విద్యార్థులకు విదేశీ విద్య ,ఉన్నత విద్యా పథకాలు నిరుద్యోగ భృతి రద్దుచేశారు. ప్రభుత్వం ఏర్పడ్డ రెండేళ్లలో ఒక్క డీ.ఎస్సీ నీ నిర్వహించలేదు.టిడిపి ప్రభుత్వం లో రెండు డీ.ఎస్సీ లు నిర్వహించి నిరుద్యోగులకు 16 వేల పైగా ఉ ద్యోగాలు కల్పించారని బండారు అన్నారు. కోవేడ్ సమయంలో ఎంతో మంది ఉపాధ్యాయులు మరణిస్తే ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. లక్షల మంది ప్రైవేటు టీచర్లు జీతాలు లేక అలమటిస్తున్నారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలి,నాడు నేడు పథకం పనుల్లో వైసీపీ నేతలు అవినీతికి పాల్పడ్డారు. వాటిపై విచారణ జరిపించాలని గత టిడిపి ప్రభుత్వంలో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న విద్యా పథకాలను అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ టీడీపీ ఇంచార్జ బండారు సత్యానందరావు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీను వాడపాలెం సర్పంచ్ త్సామా బాబు కొత్తపేట సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు పలివెల మాజీ సర్పంచ్ చవల జగన్నాథం, ముద్రగడ సుబ్బారావు , కొత్తపేట పార్టీ అధ్యక్షులు గుబ్బల మూర్తి తదితరులు పాల్గొన్నారు



## ద్వారంపూడిని అభినందించిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

విజయవాడ, జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ ద్వారంపూడి భాస్కర రెడ్డిని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అభినందించారు. విజయవాడ కానూరులోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో శుక్రవారం సంస్థ ఛైర్మన్ గా ద్వారంపూడి భాస్కర రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ భాస్కర రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, రాష్ట్ర హెూం శాఖామంత్రి మేకతోటి సుచరిత, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కురసాల కన్నబాబు, రాష్ట్ర విద్యా శాఖామంత్రి ఆదిమూలపు సురేష్, దేవాదాయ శాఖామంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖామంత్రి చెరుకువాడ శ్రీరంగనాధరాజు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖామంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి పినిపే విశ్వరూప్, ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత రెడ్డి, శాసన సభ్యులు మల్లాది విష్ణువర్ధన్, ద్వారంపూడి చంద్రశేఖర్, సామినేని ఉదయభాను, తోట త్రిమూర్తులు, జ్యోతుల చంటిబాబు, రాపాక వరప్రసాద్, దాడిశెట్టి రాజ, పర్వత పూర్ణచంద్రప్రసాద్, అంబటి రాంబాబు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ కోన శశిధర్, ఎస్సి కార్పొరేషన్ ఛైర్మన్ అమ్మాజీ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టరు యస్ డిల్లీరావుతో కలిసి మంత్రి కొడాలి నాని ద్వారంపూడి భాస్కర రెడ్డికి పుష్పగుచ్చాలను అందించి అభినందనలు తెలియజేశారు.

## వ్యవసాయం లో మెళుకువల పై శిక్షణ



పొన్నూరు, జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: పొన్నూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని పొన్నూరు, చుండూరు,చేబ్రోలు, అమృతలూరు మండలాల్లో మొత్తం 68 రైతు భరోసా కేంద్రాలకు చెందిన వ్యవసాయ సిబ్బందికి గురువారం స్థానిక నిడుబ్రోలులోని డివిజన్ కార్యాలయంలో ఖరీఫ్ వ్యవసాయ మెళుకువలలో అధికారులు శిక్షణ ఇచ్చారు. పొలంబడి,ఎలుకల నివారణ, సూక్ష్మధాతు లోపాలు సవరణ, ఇ-పంట నమోదు, నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు తక్కువ రేటులో పొందే విషయాలను అధికారులు కూలంకషంగా వివరించారు. డి ఆర్ సి ఎడిఏ శివకుమారి,ప్రవీణ్, పొన్నూరు ఎడిఏ సి. హెచ్.తిరుమలాదేవి పాల్గొని శిక్షణ ఇచ్చారు. ఆయా మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# సహకార కేంద్ర బ్యాంక్, కృష్ణా జిల్లా ఛైర్మన్ ప్రమాణ స్వీకారం

**సహకార కేంద్ర బ్యాంక్ కృష్ణాజిల్లా ఛైర్మన్ తన్నీరును**

**అభినందించిన మంత్రి కొడాలి నాని**

**బ్యాంకు అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచన**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : సహకార కేంద్ర బ్యాంక్, కృష్ణా జిల్లా ఛైర్మన్ గా మచిలీపట్నంలో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన తన్నీరు నాగేశ్వరరావును రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అభినందించారు. మరో మంత్రి రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) తో కలిసి మంత్రి కొడాలి నాని ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావుకు మంత్రి కొడాలి నాని పుష్పగుచ్చం అందజేశారు. జ్ఞాపికను బహూకరించారు. సహకార కేంద్ర బ్యాంక్ అభివృద్ధికి తన్నీరు నాగేశ్వరరావు శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని చెప్పారు. అనంతరం బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు, విద్యార్థులకు సేవలు చేస్తానని అన్నారు. బ్యాంక్ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ, బ్యాంక్ అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. ప్రభుత్వం తన మీద పెట్టిన బృహత్తర బాధ్యతను సక్రమంగా నిర్వహించి బ్యాంక్ పురోభివృద్ధికి పాటుపడతానన్నారు. త్వరలో 100 పోస్టులకు గాను ఆగస్ట్ 2,3 తేదీల్లో పారదర్శకంగా నిర్వహిస్తామని, దళారుల మోసపూరిత మాటలు నమ్మవద్దని, నాగేశ్వర రావు అన్నారు. రాత పరీక్షలలో ఉత్తీర్ణులైన 28 మందికి మాత్రమే బోర్డ్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, మిగిలిన పోస్టులు రాత పరీక్ష ఆధారంగా సెలెక్ట్ చేస్తామని అన్నారు. జిల్లాలోని మంత్రుల, శాసన సభ్యులు సహకారంతో బ్యాంక్ పురోభివృద్ధికి పాటుపడతామని, డిపాజిట్ల సేకరణ, 10 వేల నుండి 40 లక్షల వరకు లోన్స్ ఇస్తామని, విద్యా రుణాలు, రైతులకు కర్షక మిత్ర లోన్లు ఇస్తామని, సహకార వ్యవస్థని పటిష్టం చేస్తామని, అన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు తదితరులు ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావును అభినందించారు.

## చదువు నిమిత్తం లబ్ధిదారులకు ఆర్థిక సహాయం



గన్నవరం,జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: గన్నవరం నియోజకవర్గ పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక చేయూతనిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీగారి సేవలు అభినందనీయం అని వైఎస్సార్ సీపీ నాయకులు తోట వెంకయ్య,అనగాని రవి,ఎండి గౌసాని అన్నారు.గన్నవరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం పలువురు విద్యార్థుల చదువు నిమిత్తం 35 వేల రూపాయలు పార్టీ నాయకులు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వెంకయ్య,రవి,గౌసాని మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టారో అదే విధంగా ఎమ్మెల్యే వంశీగారు ఏ ఒక్క పేద విద్యార్థి ఆర్థికస్తోమత లేక చదువులు ఆపకూడదనే ఉద్దేశ్యంతో తన సొంతి నిధులు నుండి 35 వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు.గన్నవరం మండలం దావాజిగూడెంకు చెందిన లంకే సాత్విక్ కు 25 వేలు,గన్నవరంకు చెందిన మట్టా కెనదీబాబుకు 10 వేల రూపాయలు చదువు నిమిత్తం వారి తల్లిదండ్రులకు అందించిన ఘనత వంశీగారికి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పడమట సురేష్,మన్నే సుందరరావు, పాగోలు సురేష్,కొలుసు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మోసపూరిత విద్యా దీవెన: రెడ్డి అనంత కుమారి

**నాడు 16 లక్షల మందికి... నేడు 10 లక్షల మందికేనా ఉన్న పథకాలను రద్దు చేయడం దారుణం**

తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట ప్రజా పాలన ప్రతినిధి. జగనన్న విద్యా దీవెన అంటూ ప్రవేశపెట్టి సీఎం జగన్ మోహన్ రెడ్డి విద్యార్థులను మోసం చేస్తున్నారని అమలాపురం పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి అన్నారు. కొత్తపేట లో స్వర్గం నందు ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం లో విద్యార్థులకు మేలు చేసే పథకాలను ఇప్పటి వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమన్నారు. పేద విద్యార్థులకు విదేశీ విద్యను అందించే విద్యా నిధి పథకాన్ని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారన్నారు. చంద్రన్న ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ కల్పించిందని, జగన్ రెడ్డి ప్రభుత్వం దానిని 10 లక్షల 97 వేల మందికి కుదించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని దూరంచేసి వారి భవిష్యత్తును నాశనం చేశారన్నారు. ప్రైవేటు, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తూ జీవో నెంబర్ 77 ను విడుదల చేసి వారిని విద్యా దీవెన పథకం నుంచి తప్పించారని చెప్పారు. అటు బాలికలకు సైకిళ్ల పంపిణీ, మెస్, కాస్మోటిక్ ఛార్జీలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు చేయడం దారుణమన్నారు. కోవిడ్ కారణంగా దాదాపు 600 మంది ఉపాధ్యాయులు చనిపోతే ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అటు ప్రైవేటు స్కూలు టీచర్లు ఉపాధి లేక విలవిలలాడుతున్నా వారి వైపు జగన్ రెడ్డి కన్నెత్తి కూడా చూడలేదు అన్నారు. టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు 2 డీఎస్సీ లు నిర్వహించి 16 వేలకు పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. ఇప్పటి ప్రభుత్వం ఏడాదికి ఒక డిఎస్సీ ఇస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు కావస్తున్నా ఒక్క డిఎస్సీ కూడా నిర్వహించ లేదన్నారు. ఇటీవల ఆర్భాటంగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్ లో కూడా ఒక్క డీఎస్సీ పోస్ట్ కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.

## విజయవాడ నగరంలో రాష్ట్రీయ ముస్లిం సమాజం మత పెద్దలు సమావేశం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి:నేడు రాష్ట్రీయ ముస్లిం సమాజ మత పెద్దల సమావేశం విజయవాడలో జరగుతుందని ఆంధ్రప్రదేశ్ ఉలమా కౌన్సిల్ అధ్యక్షులు ముఫ్తి ఫారూక్ వెల్లడించారు. ఈసమావేశం కొరకు డిల్లీ నుండి ప్రత్యేకంగా శనివారం నాడు నగరానికి రానున్నారు మౌలానా సైయద్ అస్జాద్ మదానీ శనివారం నాడు జరిగే ఈ సమావేశంలో ప్రస్తుతం రాష్ట్రంలో ముస్లిం లు ఎదుర్కొంటున్న సమస్యలు సవాళ్లు పై చర్చ జరుగనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉలమా కౌన్సిల్ అధ్యక్షుడు ముఫ్తి ఫారూఖ్ వెల్లడించారు. శుక్రవారం నాడు లబ్బిపేట ఉలమా కౌన్సిల్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ముఫ్తి ఫారూఖ్ మాట్లాడుతూ సైయద్ అజ్జాద్ మదానీ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మరియు భారతీయ ముస్లిం నాయకుడు షేఖుల్ ఇస్లాం మౌలానా హుస్సేన్ అహ్మద్ మదానీలి కుమారుడు అన్నారు. ఈ సమావేశం లో ఆంధ్రప్రదేశ్ లోని ముస్లిం సమాజం లోని ముఖ్యమైన నాయకులు 13 జిల్లా ల నుండి విద్యావేత్తలు రానున్నట్లు ముఫ్తి ఫారూఖ్ తెలిపారు

## వైసీపీ నేతలపై సీబీఐ దర్యాప్తు వేగవంతం

అమరావతి జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: : వైసీపీ సోషల్ మీడియా విభాగంపై సీబీఐ దర్యాప్తు వేగం పుంజుకుంది. న్యాయమూర్తులు, న్యాయవ్యవస్థను దూషించిన కేసులో సీబీఐ వేగంపెంచింది. ఇప్పటికే పలువురు వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులకు సీబీఐ నోటీసులిచ్చింది. విచారణకు రావాలని వైసీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ దేవేందర్‌రెడ్డిని సీబీఐ ఆదేశించింది. హైకోర్టు, న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో కించపర్చే పోస్టులను హైకోర్టు సుమోటోగా తీసుకున్న విషయం తెలిసిందే. ఈ కేసు విచారణను సీబీఐకి న్యాయస్థానం అప్పగించింది. న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో హైకోర్టు ఆదేశాలతో 16 మందిపై సీబీఐ కేసు నమోదు చేసింది. విశాఖలో 12 మంది, ఇతర ప్రాంతాల్లో నలుగురిపై సీబీఐ కేసు పెట్టింది. సోషల్ మీడియాలో హైకోర్టుతో పాటు ఇతర న్యాయమూర్తులను కించపరిచే విధంగా పెట్టిన పోస్టులపై సీబీఐ నివేదికను ఇప్పటికే హైకోర్టుకు సమర్పించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) ప్రకారం పౌరులందరికీ భావప్రకటన స్వేచ్ఛ ఉంది. అయితే అభిప్రాయాలను వ్యక్తపరిచే విషయంలో కొన్ని పరిమితులు కూడా విధించారు. భావ ప్రకటన పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించడానికి అవకాశం లేదు. అలాగే ఎదుటి వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యాఖ్యానించకూడదు. అయితే కొందరు మాత్రం సోషల్ మీడియా వేదికగా రాజ్యాంగంలో కల్పించిన హద్దులు దాటి పోస్టులు పెడుతున్నారు. ఇతరుల ప్రాథమిక హక్కులను హరించే వారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000లోని సెక్షన్ 67 ప్రకారం కేసు నమోదు చేసే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో అభ్యంతర వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేస్తున్న సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి.



## రోడ్ల పనులు పరిశీలన

వింజమూరు జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: వింజమూరు మండలం లోని వెంకటాద్రిపాలెం రోడ్డు చవటపాలెం రోడ్డు మరియు కల్వర్టు మార్పు కోసం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలన చేశారు శుక్రవారం మండలంలోనికోక వారి పాలెం బొమ్మరాజు చెరువు సుజాతనగర్ ప్రాంతాల్లో జరిగినరోడ్డు పనులను పరిశీలించారు ఏ ఐ ఐబి ద్వారా వచ్చిన నిధులతో చేపట్టిన పనులు అన్నింటిని వారు పరిశీలించారు నాణ్యతా లోపం లేకుండా పనులు జరిగేలా కృషి చేయాలని కిందిస్థాయి సిబ్బందికి ఆదేశించారు ఈ కార్యక్రమంలో డీ ఈ లోకనాథ్ జే.ఈ శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ రాజ్ డి ఈ .సుబ్బారెడ్డి.ఏ ఈ తిరుమల య్యా సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్పీడు పెంచిన గోదావరి నదీ యాజమాన్య బోర్డు



రాజమండ్రి,జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: గోదావరి నదీ యాజమాన్య బోర్డు స్పీడ్ పెంచింది. సమన్వయ కమిటీని నియమించింది. ఆగష్టు 3వతేదీన ఈ కమిటీ సమావేశం ఏర్పాటు చేసింది. తక్షణమే అనధికార ప్రాజెక్టులను నిలిపివేయాలని బోర్డు ఆదేశించింది. ఆరునెలల్లోగా అపెక్స్ కౌన్సిల్ ఆమోదం పొందాలని స్పష్టం చేసింది. నదీ జలాల యాజమాన్య నిర్వహణ విషయంలో రెండు రాష్ట్రాలతో సమన్వయం చేసే పనిలో బోర్డు నిమగ్నమైంది. యాజమాన్య బోర్డు పరిధిని ప్రకటించే నాటికి బ్యారేజిలు, రిజర్వాయర్లు, కాలువలు, ఇతర యాజమాన్య నిర్వహణ కోసం నియమించిన శాశ్వత, పొరుగు సేవల సిబ్బంది మొత్తాన్ని బోర్డు పరిధిలోకి వస్తారని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. గురువారం విడుదల చేసిన ఉత్తర్వులు కారణంగా తెలంగాణలో గోదావరిపై నిర్మించిన అనేక ప్రాజెక్టులకు గండం పొంచి ఉంది.



## చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణ ఎంపికలో 49 మంది ఎంపిక

చీరాల(ఒంగోలు)జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: : చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో జూలై 30న ఎస్ స్క్వేర్ అసోసియేట్స్ కంపెనీకి ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ ఇంటర్వ్యూకు వివిధ విభాగాల నుండి 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాలలో చదువుతున్న 49 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల యాజమాన్యం తెలియచేశారు. ఎంపికైన విద్యార్థులకు 1.2 నుండి 1.8 లక్షల దాకా జీతం ఉంటుందని, వీరు ఐటీ ఈఎస్ అసోసియేట్స్ గా పని చేయాలని కంపెనీ ప్రతినిధి వీ. చరణ్ తెలిపారు. ఈ విధంగా విద్యార్థులు ఎంపిక అవ్వటం పట్ల వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల సీఈఓ మురళీకృష్ణ ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ వలివేటి మురళీకృష్ణ, ప్రిన్సిపల్ డా. పోగడదండ రవికుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ బాజీ షాహిద్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన ఎస్పీను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి



ఒంగోలు జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: : చీరాల మాజీఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్, జిల్లా నూతన ఎస్పీ మలికాగర్గ్ ను, మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ మలికాగర్గ్‌కు పుష్పగుచ్ఛమిచ్చి, అభినందనలు తెలిపారు. చీరాల చాలా సున్నితమైన నియోజకవర్గమని, పోలీసులు బాధ్యతాయుతంగా, నిష్పాక్షికంగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని, బడుగు బలహీన వర్గాలు అధికంగా నివసించే, చీరాల నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి, చొరవచూపాల్సిందిగా ఆమంచి, ఎస్పీ మలికాగర్గ్‌ని కోరగా, ఆమె సానుకూలంగా స్పందించారు.పోలీసుశాఖకు తన వంతు సహకారం, ఎప్పుడూ ఉంటుందనికూడా ఎస్పీకి ఆమంచి చెప్పారు. ఆమంచి వెంట ఏఎంసీచైర్మన్ మార్పుగ్రెగొరీ, కౌన్సిలర్లు సల్లూరి సత్యానందం, పాపిశెట్టిసురేష్, వైస్సార్సీపీ రాష్ట్రకార్యదర్శి బొనిగలపేతురుబాబు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు ఉన్నారు.

# ఇళ్ల నిర్మాణం మరింత వేగవంతం చేయాలి

నెల్లూరు, జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లాలో ఇళ్ల నిర్మాణం మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ కె వి ఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంపై నియోజకవర్గాలు, మండలాల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి మండలాల వారీగా పురోగతిని సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణ కార్యక్రమానికి అ1త్యధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. జిల్లాలో ఆన్లైన్లో నమోదై పనులు ప్రారంభించిన 34,588 ఇళ్లకు గాను ఇప్పటివరకు 10.13 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అన్ని మండలాల్లోనూ గృహాలు స్లాబ్ దశకు చేరుకుని ఖర్చు పెరిగేలా చూడాలన్నారు. ప్రతివారం సమీక్షిస్తున్న పురోగతి సరిగా ల ే క ఎ ో వ డ ం విచారకరమన్నారు. ఇకపై క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని వాటిని అక్కడే పరిష్కరించాలని స్పష్టం చేశారు. పునాది స్థాయి నుండి ఇల్లు స్లాబ్ స్థాయికి చేరుకోవాలన్నారు. అందుకే జిల్లాస్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేక అ ది. కా ం ల ం గా నియమించామన్నారు. ఇల్లు నిర్మాణం కోసం అవసరమైన ఇసుకకు ఎక్కడా కొరత రాకూడదని, స్టాక్ పాయింట్లలో అందుబాటులోనిల్వ ఉంచి పక్క దారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. అలాగే నీరు,





విద్యుత్ సౌకర్యాలను కల్పించడంలో ఆలస్యం చేయరాదన్నారు. గృహ నిర్మాణం కు వినియోగించే ఇసుకను ఎవరూ అడ్డుకోకుండా చూడాలన్నారు. ఎవరైనా అడ్డుకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లాకు మంచి పేరు వచ్చే విధంగా పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పనులు జరుగుతుంటే అందుకు అనుగుణంగానే వివరాలు నివేదికలో పొందుపరచాలన్నారు. ఓజిలి, మనుబోలు, టిపి గూడూరు, తడ కావలి అర్బన్, నాయుడుపేట సూళ్లూరుపేట అర్బన్ తదితర ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం నిదానంగా ఉందని సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వచ్చే వారానికల్లా పనితీరును మెరుగుపరుచుకుని మంచి పురోగతిని సాధించాలన్నారు.

జిల్లాలో ముత్తుకూరు, కోవూరు, కొడవలూరు మండలాల్లో పురోగతి బాగుందని అభినందించారు. రెండో దశ కింద మంజూరైన 25 వేల ఇల్లు కలుపుకొని సవరించిన లక్ష్యాలను నిర్ణయించాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి శ్రీఆది సుబ్రహ్మణ్యం, ప్రత్యేక అధికారులు తెలుగు గంగ ప్రత్యేక కలెక్టర్ శ్రీ నాగేశ్వరరావు, కావలి, గూడూరు, నాయుడుపేట, ఆత్మకూరు ఆర్ డి వో లు శ్రీ సీనా నాయక్, శ్రీ మురళీకృష్ణ , శ్రీమతి సరోజిని, చైత్ర వర్షిని, డి ఆర్ డి ఎ ఐ సి డి ఎస్. పి డి లు శ్రీ సాంబశివ రెడ్డి, జడ్పీ సీఈవో శ్రీమతి సుశీల, డిపిఓ శ్రీమతి ధనలక్ష్మి, తదితర నియోజకవర్గ, మండలాల ప్రత్యేక అధికారులు, విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీ విజయ కుమార్ రెడ్డి, గృహ నిర్మాణ సంస్థ ఇ. ఇ. డి. ఇ. ఏ ఇ లు పాల్గొన్నారు.

## వరికుంటపాడు మండలంలో సర్పంచులకు కరోనా పై అవగాహన సదస్సు





వరికుంటపాడు, జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు స్థానిక మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సురేష్ బాబు ఆధ్వర్యంలో సర్పంచులకు, గ్రామ కార్యదర్శులకు కరోనా పై అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ ఎం. ప్రవీణ, ఉదయగిరి ఏఎంసి చైర్మన్ షేక్ ఆలీ అహ్మద్, సొసైటీ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో మండలంలోని గ్రామ ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, బయటకు వెళ్లేటప్పుడు ఖచ్చితంగా మాస్కు ధరించి, శానిటైజర్ ఉపయోగిస్తూ సామాజిక దూరం పాటించాలని సూచించారు, 45 సంవత్సరాలు పైబడిన వారు, ఐదేళ్లలోపు చిన్నారులకు తల్లులు,ఫ్రెండ్ లైన్ వర్కర్లకు, ఉపాధ్యాయులు, గర్భిణీలు, బాలింతలకు, హెల్త్ లైన్ వర్కర్లకు, నర్సింగ్ శానిటైజర్ సిబ్బందిలకు కరోన వ్యాక్సినేషన్ మొదటి డోస్, వేసుకున్న వారు రెండో డోస్, కూడా వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. మండలంలోని గ్రామ ప్రజలందరూ కరోనా కట్టడి పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే కరోనా మూడో దశ వచ్చే ప్రమాద ఉంది గనుక ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. అదేవిధంగా ప్రతి సర్పంచ్ కూడా వారి గ్రామాలను బ్లీచింగ్ చల్లిస్తూ, హైపో క్లోరైడ్ ద్రవాన్ని పిచికారి చేయాలన్నారు, అనంతరం ట్రైనింగ్ పొందిన సర్పంచులకు సర్టిఫికెట్లు అందజేశారుఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ మాగంటి శ్రీనివాసులు,ఈ ఓ పి ఆర్ డి మల్లికార్జున, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సైనికుడి భూమిని లాక్కుంటే సహించే ప్రసక్తే లేదు - మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు మేడికొండ సునీల్

**- రెవెన్యూవారు తమనిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రాస్తారోకో, ధర్నా చేసేందుకు సిద్ధమని హెచ్చరిక**



చీరాల(ఒంగోలు) జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: : చైనా బోర్డర్‌లో విధులు నిర్వహిస్తున్న, భారత జవాన్ బిసి గౌడ కులానికి చెందిన యెనుముల.సత్యనారాయణకి సంబంధించిన భూమిని, లాక్కోవాలి అనుకుంటే సహించే ప్రసక్తే లేదని, మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు మేడికొండ సునీల్ అన్నారు. సైన్యంలో పనిచేస్తున్నందుకు, చీరాల మండలం గవిని వారి పాలెం గ్రామంలో సర్వే నంబర్ 283/8బి లో 0.66 1/4 సెంట్లు గిఫ్టుగా ఇచ్చారని, ప్రస్తుతం వారిబంధువు, యెనుముల నాగేంద్రమ్మ కుటుంబం వారు సాగుచేస్తున్నారని, సత్యనారాయణ తనభార్య అమ్మమ్మ అయిన నాగేంద్రమ్మకు టి.పి.ఇవ్వటం జరిగిందని,అటువంటి భూమిని లాక్కోవాలి అనుకోవటం దుర్మార్గమైన చర్య అని వారు అన్నారు. రెవెన్యూ వారు జవాన్ కు కేటాయించిన భూమిలో, రాత్రికి రాత్రి దొంగచాటుగా తవ్వకాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు ఎన్నో ఉంటే, ఒక సైనికుడి భూమిని లాక్కోవాలి అనుకోవటం సరైనచర్య కాదని, తక్షణం రెవెన్యూ వారు తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రాస్తారోకో ధర్నా చేసేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మేడికొండ సునీల్, యేమినేని మల్లేశ్వరి, యెనుముల నాగేంద్రం, యెనుముల కృప, యేమినేని వెంకటేశ్వర్లు, కపిల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో నేతలు కొరతే

విశాఖపట్టణం, జూలై 30, :ఎన్నికల తర్వాత ఏపీలో టీడీపీ కంచుకోటలు కూలిపోతున్నాయి. చివరకు ఆ పార్టీకి ఓ నాయకుడు కూడా లేని దుస్థితి చాలా చోట్ల ఉంది. ఏపీ మొత్తం మీద దాదాపుగా 25 నియోజకవర్గాల్లో టీడీపీకి సరైన నేతలు లేరు. కొందరు సీనియర్లు యాక్టివ్‌గా లేకపోవడం, కొన్ని చోట్ల గెలిచిన ఎమ్మెల్యేలు పార్టీ మారిపోవడం, ఓడిపోయిన ఇన్‌చార్జ్‌లు వైసీపీలోకి వెళ్లిపోవడమో లేదా పార్టీకి రాజీనామా చేయడమో జరిగింది. ఈ లిస్టులోనే విశాఖ జిల్లాలోని యలమంచిలి నియోజకవర్గం కూడా ఒకటి. టీడీపీ ఆవిర్భావం అంటే 1983 నుంచి 2019 వరకు జరిగిన ఎన్నికల్లో ఇక్కడ టీడీపీ 6 సార్లు విజయం సాధించింది. కాంగ్రెస్ రెండుసార్లు గెలవగా, 2019 ఎన్నికల్లో ఇక్కడ వైసీపీ గెలిచింది. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి వైసీపీ తరపున పోటీ చేసిన యు. రమణమూర్తి రాజు స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. ఆయనే 2004, 09 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి కూడా గెలిచారు.ఎన్ని వివాదాలు ఉన్నా రాజకీయంగా తిరుగులేని పట్టు కలిగి ఉండడమే రమణమూర్తి రాజుకు ఉన్న ప్లస్ పాయింట్. ఏపీలోనే చాలా చోట్ల దిక్కూ దివాణం లేని దుస్థితిలో ఉన్న టీడీపీకి యలమంచిలిలో మామూలు కష్టాలు లేవు. ఒకప్పుడు పార్టీకి కంచుకోటగా ఉన్న ఇక్కడ ఇప్పుడు టీడీపీ జెండా పట్టుకుని నడిపించే నాథుడు లేకుండా పోయాడు. 2014లో పెందుర్తి నుంచి ఇక్కడకు ఎన్నికలకు ముందు వలస వచ్చిన పంచకర్ల రమేష్ బాబు గంటా ప్రాపకంతో ఎమ్మెల్యే అయ్యారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత అడ్రస్ లేకుండా పోయారు.చివరకు చంద్రబాబును తిట్టి వైసీపీ చెంత చేరిపోయారు. ఇక పాత టీడీపీ నేత, ప్రస్తుత జనసేన నేత సుందర్‌కుమార్ సైతం తిరిగి టీడీపీలోకి వస్తారన్న ప్రచారం జరుగుతోంది. గతంలో కొన్నేళ్ల పాటు టీడీపీలో ఉన్న ఆయనకు ప్రతి ఎన్నికకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. పార్టీ కోసం కష్టపడడం.. చివర్లో ఎవరో ఒకరు టిక్కెట్ తన్నుకుపోతుండడం జరుగుతూ వస్తోంది. అందుకే సుందర్ కుమార్ గత ఎన్నికలకు ముందే జనసేనలోకి వెళ్లిపోయారు. ఆ ఎన్నికల్లో ఆయన జనసేన నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఇక ఇప్పుడు టీడీపీకి ఎవ్వరూ లేకపోవడంతో మళ్లీ సుందర్ కుమార్‌ను పార్టీ అధిష్టానం దువ్వే పనిలో ఉందట.అయితే సీటుపై స్పష్టమైన హామీ కోసం ఆయన వెయిటింగ్‌లో ఉన్నారు. ఇక జడ్పీ మాజీ చైర్మన్ లాలం భవానీ భర్త లాలం భాస్కరరావు సైతం వచ్చే ఎన్నికల్లో యలమంచిలి టీడీపీ టిక్కెట్ నాదే అని ప్రచారం చేసుకుంటోన్న పరిస్థితి. వీరితో పాటు మరో ఇద్దరు ద్వితీయ శ్రేణి నాయకులు సైతం ఇక్కడ టీడీపీ పగ్గాలు చేపట్టేందుకు ఆసక్తితో ఉండడం ఇక్కడ టీడీపీ దుస్థితికి నిదర్శనం. మరి చంద్రబాబు యలమంచిలిలో పార్టీని ఎలా ట్రాక్ ఎక్కిస్తారో ? ఎవరికి పగ్గాలు ఇస్తారో ? చూడాలి.

## శంకవరం గ్రామాల్లోకి నూతన సర్వీసును నడపాలని గ్రామస్తుల వినతి



వింజమూరు జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: :మండలం శంఖవరం గ్రామ స్టేజి నుండి నూతనంగా ఉదయగిరి డిపో నుండి నడుపుతున్న ఉదయగిరి వింజమూరుసర్వీసును శంకవరం గ్రామంలోకి వచ్చేవిధంగా అధికారులు కృషి చేయాలని ఆ గ్రామం ఉప సర్పంచ్ తాటి బోయిన మాల్యాద్రి యాదవ్ శుక్రవారం ఉదయగిరి డిపో మేనేజర్ ప్రతాప్ కుమార్ కు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామ స్టేజి వరకు వస్తున్నా సర్వీసులు గ్రామంలో కి నడిపించు నట్లయితే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని కనుక అధికారులు ఈ విషయాలను పరిశీలించి మా గ్రామస్థుల సౌకర్యం కలిగించ వలసిందిగా వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు పెంచల్ రెడ్డి పోలయ్య రామిరెడ్డికృష్ణారెడ్డి శివారెడ్డి తదితరులు ఉన్నారు.



## చీరాల మున్సిపాలిటీ రెండో వైస్ చైర్మన్‌గా, ఏకగ్రీవంగా ఎన్నికైన శిఖాకొల్లి రామసుబ్బులు

చీరాల(ఒంగోలు) జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: : చీరాల మున్సిపాలిటీ రెండో వైస్‌చైర్మన్‌గా శిఖాకొల్లి రామసుబ్బులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండో వైస్ చైర్మన్ ఎన్నిక నిమిత్తం చీరాల మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది. ఒంగోలు ఆర్డీవో ప్రభాకర్రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.చీరాల శాసనసభ్యుడు కరణం బలరాం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సూచన మేరకు, 20వ వార్డు కౌన్సిలర్ శిఖాకొల్లి రామసుబ్బులు పేరును వైస్ చైర్మన్ పదవికి, 12వవార్డు కౌన్సిలర్ మామిడాల రాములు ప్రతిపాదించగా, 14వ వార్డు కౌన్సిలర్ చుక్కా నాగలక్ష్మి బలపర్చారు. పోటీ లేకపోవడంతో, రామసుబ్బులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికలఅధికారి ప్రభాకరరెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరాం, మున్సిపల్ చైర్మన్ జె. శ్రీనివాసరావు, సహచర కౌన్సిలర్లు ఆమెను అభినందించారు. ఎమ్మెల్యే బలరాంకు ఆమె కృతజ్ఞతలు కూడా తెలిపారు.

## వాడరేవులో హార్బర్ స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ మురళీ



చీరాల(ఒంగోలు) జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: : ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ మురళీ, చీరాల నియోజకవర్గంలో పర్యటించారు. వాడరేవులో ఏర్పాటు చేయతలపెట్టిన ఫిషింగ్ హార్బర్ కు, కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. హార్బర్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం గవిని వారి పాలెంలో ఈ క్రాప్ బుకింగ్, సిబ్బంది పని తీరును,తనిఖీ చేశారు.చాలాకాలం క్రితమే వాడరేవుకు ఫిషింగ్‌హార్బర్ మంజూరైనప్పటికీ, వివిధ కారణాలవల్ల, అది పెండింగ్లో ఉండి పోయింది.ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి జగన్ దీనిపై శ్రద్ధ చూపారు. వాడరేవు హార్బర్ మంజూరు ప్రక్రియలో, మాజీఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ కీలక పాత్ర పోషించారు.ఈ హార్బర్ ఏర్పాటయితే చీరాల నియోజకవర్గం, దశాదిశా తిరిగి పోతుందనడంలో సందేహం లేదు.

# కలిగిరి, వింజమూరు మండలాలలో దశాబ్దాల నాటి సమస్య ట్రాఫిక్‌కు నాంది: సి ఐ సాంబశివరావు



వింజమూర్,జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: ఉదయగిరి నియోజకవర్గం కేంద్రంలో రెండు మండలాలు ఎటుచూసినా రెండు కిలోమీటర్ల సరిహద్దులుగా ఉన్నప్పటికీ 2కిలోమీటర్లు ప్రయాణించాలంటే అరగంట ఆగాల్సిందే. అదేవిధంగా లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారి సంఖ్యకు కొదవే లేదు. అందులోనూ ఈ ప్రాంతంలో ఎక్కువగా మైనర్ల వాహనాలు నడుపుతూ ఉంటారు .అవగాహన లేని డ్రైవింగ్ కారణంగా తరచుగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి తరుణంలో కలిగిరికి నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సాంబశివరావు తనదైన శైలిలో ట్రాఫిక్ పరిష్కారానికి అడుగులు వేశారు. కలిగిరి ,వింజమూరు పట్టణాలలో నిరంతరం అనేక నిత్య అవసరాల కోసం వేలాది సంఖ్యలో ప్రజలు వస్తూ ఉంటారు. ఇలాంటి తరుణంలో ప్రజలందరూ కూడా ఒకే ప్రాంతానికి రావడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రతరంగా మారింది. అంతేకాకుండా కొంతమంది దుకాణదారులు ప్రధాన రహదారి పక్కన గల ప్రభుత్వ స్థలంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ట్రాఫిక్ సమస్య అనేది పెను సమస్యగా మారింది. గతంలో ఎవరు వచ్చినా ప్రతి రోజు కూడా ట్రాఫిక్ లో పోలీస్ సిబ్బంది వచ్చేవారు. కానీ అందుకు భిన్నంగా నూతనంగా వచ్చిన సీఐ సాంబశివరావు తనదైన శైలిలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కార దిశగా అడుగులు వేశారు. ఇందులో భాగంగా వింజమూరు, కలిగిరి పట్టణాలలో ప్రభుత్వ స్థలంలో దుకాణాలు ఏర్పాటు చేసిన వారికి ఆయన పలు సూచనలు చేశారు. స్వచ్ఛందంగా ఎవరు అంతటివాడే దుకాణాలు తీసివేయాలని లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దుకాణదారులు అవగాహన కల్పించడం వల్ల వారు స్వచ్ఛందంగా వారి వారి దుకాణాలను తొలగించారు. పలువురు దుకాణాలు తొలగించిన పోవడంతో జెసిబి సాయంతో పంచాయతీ అధికారులు, పోలీస్ సిబ్బంది తో కలిసి ఆయన ఆ క్ర మ ణ ల ను తొలగించారు. అంతేకాకుండా జిల్లా ఎస్పీ విజయరావు, కావలి డిఎస్పి దేవరకొండ ప్రసాద్ ఆదేశాల మేరకు కరోనా సెకండ్ వేవ్ విస్తృతంగా ప్రబలుతున్న నేపథ్యంలో ప్రతి రోజు కూడా వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ప్రతినిత్యం అనేకమంది వాహనాలు సరైన పత్రాలు లేకుండా, కనీసం వాహనం నడిపే సమయంలో ఉండవలసిన లైసెన్సు కూడా లేకుండా వాహనాలు నడుపుతున్నారు. ఇలాంటి వారిపై సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది తో కలిసి ఆయన ఉక్కుపాదం మోపారు. మైనర్లు వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతూ ఉంటాయని అవగాహన లేకుండా వాహనాలు నడపడం వల్ల ప్రాణాలు పోగొట్టుకోవద్దు అని ఆయన తెలిపారు. అంతేకాకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కూడా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వద్దకు వెళ్లి లైసెన్సులు పొందాలని లైసెన్స్ లేని వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇదే విషయమై స్థానికులు స్పందిస్తూ గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఐ సాంబశివరావు ట్రాఫిక్, మైనర్ డ్రైవింగ్, విత్‌ఔట్ డ్రైవింగ్ లైసెన్స్ డ్రైవింగ్ చేయడంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. గతంలో వింజమూరు లోని బంగ్లా సెంటర్ నుంచి చెన్నకేశవ స్వామి గుడి వద్దకు వెళ్లాలంటే కనీసం 20 నిమిషాలకు పైగా పట్టేది అని వారు తెలిపారు. కానీ నేడు సి ఐ సాంబశివ రావు చొరవతో అధికాస్త 5 నిమిషాల్లో సమయంలోనే వెళుతున్నామని వింజమూరు మండల ప్రజలు ఆయనకు రుణపడి ఉన్నారని వారు తెలిపారు. కాకుండా మైనర్లు వాహనాలు నడపడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని గడిచిన నెల రోజుల్లో ఒక్క ప్రమాదం కూడా జరగలేదంటే అందుకు మైనర్ డ్రైవింగ్ ని అరికట్టడమే కారణమని వారు తెలిపారు. తన కాలం నాటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన సాంబశివరావుకు, కలిగిరి ,వింజమూరు మండల పోలీస్ సిబ్బందికి ,పంచాయతీ సిబ్బందికి హర్షం, అభినందనలు ,శుభాకాంక్షలు తో వెల్లువెత్తుతున్నాయి

## ఉచిత నీటి ట్యాంకర్ వితరణ

**కనమర్లపూడి నారాయణ**




కావలి,జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక మాజీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కనమర్లపూడి నారాయణ తన తల్లిదండ్రులైన కనమర్లపూడి గురవయ్య, గురవమ్మ జ్ఞాపకార్థం కావలి మున్సిపాలిటీ కి నీటి ట్యాంకర్ ను వితరణ చేశారు. శుక్రవారం ట్యాంకర్ కు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఈ ట్యాంకర్ ను మునిసిపాలిటీ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శివారెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, కుందుర్తి కామయ్య, దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు, దామిశెట్టి సుధీర్ నాయుడు, పరుసు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## మేధస్సును పెంచే నూతన విద్యా విధానం: ఆర్జెడి



మర్రిపాడు జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: జాతీయ నూతన విద్యా విధానం విద్యార్థుల్లో మేధస్సును పెంచుతుందని జిల్లా ఆర్జెడి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మర్రిపాడు మండలంలో ఆయన పర్యటించి మర్రిపాడు హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సి ఆర్ పి ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జెడి మాట్లాడుతూ విద్యా విధానంలో నూతన మార్పులు తెచ్చి విద్యార్థులకు మంచి బోధన అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకొని మార్పును తెచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ మార్పుల వల్ల ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మేలు జరుగుతుందని ఆయన ఉద్ఘాటించారు. హై స్కూల్ కు సమీపంలో ఉండే ప్రైమరీ స్కూల్ ల విద్యార్థులను హై స్కూల్ లో విలీనం చేసి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బోధనను కల్పించే విధంగా రూపకల్పన చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నూతన విద్యా విధానం వల్ల గ్రామీణ విద్యార్థుల ను వరించనుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ వో మస్తాన్ వలీ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 317 మందికి ఇంటి పట్టాలు పంపిణీ

**ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి**



కావలి ,జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: బోగోలు మండలం ఏబీ కండ్రిక లో శుక్రవారం నాడు 317 మందికి స్థానిక శాసనసభ్యులు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా ఈ సమస్య పరిష్కరించకుండా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఈ సమస్యని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి భూములను రైతు వారి పట్టాలు గా మార్చి ఈ ప్రాంత వాసులకు 510 ఎకరాల 65 చెట్లను 315 మంది రైతులకు పట్టాలు అందజేయడం జరిగిందని అన్నారు .ఇది రైతు ప్రభుత్వం అని రైతులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ ,విద్య , వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గ్రామాల్లో ఈ పట్టాల పంపిణీ ఒక పండగ వాతావరణంలా జరుపుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని అన్నారు. గ్రామంలో పండిన వేరుశనగ పంట చూసి తనకు దిగుబడి పెరిగిందని రైతులు చెబుతుంటే తన ఆనందానికి అవధులు లేకుండా పోయాయి అని తెలిపారు .అనంతరం ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్ బాబు మాట్లాడుతూ మత్స్యకారులకు ఉపయోగపడే విధంగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఇటీవల జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారని రానున్న రోజుల్లో మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతుల పట్ల జగనన్న చూపిస్తున్న అభిమానం వర్ణించేది కాదు అని అన్నారు. ఫిషింగ్ హార్బర్ నిర్మాణం జరిగితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు బిట్రగుంట ఎమ్మార్వో బాల మురళి కృష్ణ ,ఎంపీడీవో నాసరరెడ్డి, ఆప్కో చైర్మన్ కొండూరు అనిల్ బాబు, విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, వైఎస్ఆర్సీపీ కన్వీనర్ మద్ది పోయినవీ రఘు, వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు మేకల శ్రీనివాస్ లు, ఏ వి కండ్రిక సర్పంచ్ మాచర్ల, వైయస్సార్ సిపి నాయకులు పెంచలయ్య మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

## ఢిల్లీలో కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు డైరీ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ఎల్. మురుగన్ ను కలసిన అఖిల భారత రొయ్యల మేత తయారీదారుల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బీద మస్తాన్ రావు



కావలి, జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: ఊభారతదేశంలో మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేసి 2025 సంవత్సరం నాటికి 28 బిలియన్ డాలర్ల ఎగుమతులను సాధించేందుకు చేపట్టవలసిన కార్యాచరణ ప్రణాళికను చర్చించేందుకు కేంద్రప్రభుత్వ మత్స్య, పశుసంవర్ధక మరియు డైరీ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ఎల్. మురుగన్ ను శుక్రవారం నాడు అఖిల భారత రొయ్యల మేత తయారీదారుల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బీద మస్తాన్ రావు ఢిల్లీలో కలిశారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల అస్సోసియేషన్ అధ్యక్షులు ఇంద్ర కుమార్, అఖిల భారత రొయ్యల మేత తయారీదారుల అసోసియేషన్ సెక్రెటరీ గులరేజ్ ఆలం, కేంద్ర ప్రభుత్వ మత్స్యశాఖ జాయింట్ సెక్రటరీ మొదలగు ప్రతినిధులు కలిశారు. ఈ సమావేశంలో వెనామీ రొయ్యల పెంపకం సజావుగా సాగాలంటే చేపట్టవలసిన ముఖ్యమైన విషయాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. వెనామీ రొయ్యల పెంపకానికి కావలసిన ప్రభుత్వ భూములు కొత్తగా గుర్తించి, త్వరితగతిన సాగుదారులకు కేటాయించడం, రొయ్యల సాగుకు వేగంగా అనుమతులు ఇపించాలని అన్నారు. రొయ్యల సాగుకు కావాలిసిన రుణ సదుపాయం కల్పించడం, ఇన్సూరెన్సు సౌకర్యం, వెనామీ తల్లి రొయ్యల ఉత్పతి కేంద్రాలను ఏర్పాటు చేయడం, రొయ్యల విలువ ఆధారిత ఉత్పత్తులను తయారుచేసి ఎక్కువ ఆదాయాన్ని సంపాదించడం మొదలైన అంశాలను చర్చించారు. అదేవిధంగా వెనామీ తల్లి రొయ్యపిల్లలను దిగుమతి చేసుకొనుటకు త్వరితగతిన అనుమతులు ఇప్పించవలసినదిగా బీద మస్తాన్ రావు కోరారు. ఒక నెల లోపుగా ఈ విషం గురించి తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మంత్రివర్యులు తెలిపారని అన్నారు.

## కలెక్టర్ ఉన్నతాధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే రామిరెడ్డి



కావలి,జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: కావలి నియోజక వర్గాన్ని అభివృద్ధిని జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బోగోలు మండలం కండ్రిక లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంవత్సరం కిందట జిల్లా ఉన్నతాధికారులు నియోజకవర్గ అభివృద్ధి సహకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు .గత ఏడాది వరదలు వచ్చి తీవ్రంగా నష్టపోయిన రైతుల పరిస్థితి వివరించి ఏ విధమైన చర్యలు తీసుకుంటే ఇలా పునరావృతం కాకుండా ఉంటుందని తెలియజేసిననపటికి పట్టించుకోలేదని ఆగ్రహించారు. ఏడాది కాలంగా వరదలు వచ్చిన ప్రాంతాల్లో నివారణ చర్యలు తీసుకుంటారని తను వేచి చూశామని అయితే ఇప్పటివరకు సహనం ఓర్పు నశించాయని అన్నారు. జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ నియోజకవర్గ పర్యటన తమకు సమాచారం అందించాల్సి ఉండగా మొక్కుబడిగా పర్యటన చేస్తూ నియోజకవర్గాన్ని గ్రాఫిక్సల్లో చూపుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి తన పాదయాత్రలో నేను ఉన్నాను నేను విన్నాను అనే నినాదంతో ప్రజల సమస్యలు తెలుసుకుని నన్ను ఎమ్మెల్యే గా గెలిపించాలని అన్నారు. అయితే వారి కష్టాలు ఉన్నతాధికారులు వివరించిన పట్టించుకోలేదని అన్నారు. జిల్లాలో ప్రజలందరికీ భారీ ఎత్తున 25 వేల ఇల్లు ఇంతవరకు రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోగా కేవలం కాగితాలపై డ్రాయింగ్ వేస్తూ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన ఆచరణలో చేసిందేమీ లేదన్నారు . ఆటు వంటి సౌకర్యాలు కల్పించకపోతే లబ్ధిదారులు ఇల్లు కట్టుకొని ఎలా కాపురం ఉండాలని ఆయన ప్రశ్నించారు. మరోమారు జిల్లా అధికారులకు పదే పదే చెబుతున్నానని పర్యటనకు వచ్చినప్పుడు తమకు సమాచారం అందిస్తే తాము గాని తమ నాయకులు కు సమాచారం అందిస్తే కలిసి ఈ సమస్యలను వివరిస్తారని అన్నారు. ఇకనైనా అధికారులు పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. తమ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వస్తే వారు పరిష్కరించక పోగా ముఖ్యమంత్రి సైతం లెక్క చేయడం లేదు అని వాపోయారు ఇలా ఉంటే తాము మల్ల ప్రజల్లోకి ఎలా ఓట్లు అడగాలని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆప్కో చైర్మన్ కొండూరు అనిల్ బాబు, ఆర్డీఓ శ్రీను నాయక్, బోగోలు మండలం ఏమ్ ర్ ఓ. బాలమురళి కృష్ణ, ఎంపిడిఓ నసార రెడ్డి, వైఎస్సార్సీపీ కన్వీనర్ మద్ది బోయిన వీర రఘు, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవినేని ఉమ కేసులో కీలక మలుపు



అమరావతి,జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: మాజీమంత్రి దేవినేని ఉమ కేసు కీలక మలుపు తిరుగుతోంది. ఉమ తరపు న్యాయవాదులు ఆయన బెయిల్ కోసం వేసిన పిటిషన్ హైకోర్టులో శుక్రవారం విచారణకు వచ్చింది. హత్యయత్నం, కుట్ర, ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద అరెస్టు అయిన దేవినేని ఉమను పోలీసులు మూడు రోజుల క్రితం రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఉమ తరపు న్యాయవాదులు ఆయనకు బెయిల్ ఇవ్వాలని గురువారం సాయంత్రం హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. తమ వద్ద రికార్డులు లేవని తెప్పించుకోవాలని ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. జి. కొండూరు పోలీస్ స్టేషన్ కేవలం 30 కిలోమీటర్లు దూరంలోనే ఉందని వెంటనే రికార్డులు తెప్పించాలని, సోమవారం వాయిదా వేయాలని ఉమ తరపు న్యయవాదులు హైకోర్టుకు విన్నవించారు. దీంతో హైకోర్టు సోమవారం నాటికి రికార్డులు తెప్పించాలని మంగళవారానికి కేసు విచారణను వాయిదా వేసింది. మరోవైపు పోలీసులు దేవినేని ఉమను పోలీస్ కస్టడీకి ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# అవినీతి తిమింగలాన్ని రెడ్ హ్యాండ్ గా పట్టుకున్న ఎసిబి అధికారులు

### కావలి ఎడవల్లి పంచాయతీ కార్యదర్శి నీ పట్టుకున్న ఏసీబీ
### సగానికి సగం లంచం డిమాండ్ చేసిన అధికారినీ

ఏ ఎస్ పేట జులై 30, ప్రజాపాలన ప్రతినిధి: ఏఎస్ పేట మండలం లోని కావలి ఎడవల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న కృష్ణ మాధురి లంచం తీసుకుంటుండగా శుక్రవారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. గ్రామ సచివాలయం లోనే నాలుగు వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు అనంతరం కార్యదర్శి రికార్డులను స్వాధీనం చేసుకొని తమదైన శైలిలో రికార్డులను పరిశీలించారు . వివరాల్లోకి వెళితే అదే కావలి ఎడవల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు జిల్లా తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు ఎం రమణయ్య పంచాయితీలో గత ఏడాది పనిచేసిన వీధిలైట్ల బిల్లుల కు సంబంధించిన 13 వేల 500 రూపాయల చెక్కును డ్రా చేసి ఇచ్చేందుకు కార్యదర్శి 6000 రూపాయలు లంచం డిమాండ్ చేశారని అయితే వీరిద్దరి మధ్య 4000 రూపాయలు ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారనీ. అనంతరం ఆయన నెల్లూరు ఏసీబీ అధికారులను సంప్రదించి జరిగిన విషయమంతా వారికి వివరించి వారు చెప్పిన ప్రకారం వారు ఇచ్చిన నాలుగు వేల రూపాయల నోట్లను శుక్రవారం ఉదయం గ్రామ సచివాలయ ఆవరణంలో కార్యదర్శి కృష్ణ మాధురికి రమణయ్య అందజేశారు అందజేస్తూఉండగా అదే సమయంలో కాపుకాసి ఉన్న ఏసీబీ డీఎస్పీ వారి సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు .









## లేడీ సూపర్ స్టార్ అంధురాలిగా మరో లెవల్లో..!




కథల ఎంపికతోనే నగం విజయం సాధ్యం. అలాంటి సెలెక్షన్ తోనే లేడీ సూపర్ స్టార్ గా తలైవిగా నీరాజనాలు అందుకుంటున్నారు నయనతార. ఈ సీనియర్ నటి ఇటీవల వరుసగా మహిళా ప్రధాన చిత్రాలతో తమిళ ఇండస్ట్రీలో సంచలనంగా మారారు. తలైవా రజనీకాంత్ కి సమానమైన హోదాని అందుకుంటున్న ఏకైక నటిగా నయనతార పేరు మార్మోగుతోంది. తలైవి అంటూ అభిమానులు ఎంతో గౌరవంగా అభిమానంగా పిలుచుకోవడం ఒక్క నయన్ కి మాత్రమే సాధ్యపడింది అంటే అతిశయోక్తి కాదు.తాజాగా నయనతార నటించిన నేత్రికన్ ఓటీటీలో రిలీజ్ కి రెడీ అవుతోంది. నేడు నేత్రికన్ ట్రైలర్ రిలీజైంది. ఈ ట్రైలర్ ఆద్యంతం క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రక్తి కట్టిస్తోంది. ఇందులో నయన్ దృష్టి లోపం ఉన్న మహిళగా నటించారు. అంధురాలైన నయన్ హిట్ అండ్ రన్ ప్రమాదం గురించి పోలీసులకు ఫిర్యాదు చేసిన తరువాత సీరియల్ కిడ్నాపర్ తో ప్రమాదకరమైన పరిస్థితుల్లో చిక్కుకుంటుంది. బాలికలను ఎత్తుకెళ్లే క్యాబ్ డ్రైవర్ తో అంధురాలి పోరాటం ఎలా సాగింది? చివరికి ఈ పోరాటంలో అతడిపై విజయం సాధించిందా లేదా? పోలీస్ శాఖతో జరిగిన సంఘటనలేమిటి? అన్నది ట్రైలర్ లో ఆవిష్కరించారు. సస్పెన్స్ ఎలిమెంట్స్ కి తగ్గట్టే ఇందులో ఎగ్జయిట్ మెంట్ పెంచే సన్నివేశాలకు కొదవ లేదని ట్రైలర్ చెబుతోంది. సీట్ కుర్చీ అంచున కూచుని చూసేంత క్యూరియాసిటీ ఈ థ్రిల్లర్ మూవీలో ఉందనడంలో సందేహమేం లేదు. ఇక ఫ్లైఓవర్ పై కార్ హిట్ అండ్ రన్ ని అద్భుతంగా ఎలివేట్ చేసారు.ఎంటర్ టైన్ మెంట్ తో నిండిన బ్లాక్ బస్టర్ మూకుతి అమ్మన్ విజయవంతమైన తరువాత నయనతార తమిళ క్రైమ్ థ్రిల్లర్ నేత్రికన్ తో గ్రాండ్ కమ్ బ్యాక్ చేస్తోంది. లేడీ సూపర్స్టార్ ఇప్పటివరకు కెరీర్ లో పోషించని వైవిధ్యమైన పాత్రను పోషిస్తోంది. అమాయక మహిళలను భయభ్రాంతులకు గురిచేసే సైకో రేపిస్ట్ ని పట్టుకోవటానికి ఆమె పోలీసులకు సహాయం చేస్తున్నప్పుడు భయంకరమైన ఊహించని సంఘటనలు జరుగుతాయి. అంధురాలిగా నయన్ మైండ్ బ్లోయింగ్ ట్రీట్ మెంట్ తెరపై కనిపిస్తోంది. నటుడు అజ్మల్ అమీర్ ఇందులో రేపిస్ట్ పాత్రలో నటించారు. నేత్రికన్ ఒక దుర్మార్గుడికి వ్యతిరేకంగా బలంగా నిలబడటానికి ఒక అంధురాలైన యువతి చేసిన పోరాటం ఆద్యంతం రక్తి కట్టించనుంది.మిలింద్ రావు ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. రౌడీ పిక్చర్స్ నిర్మించింది. థ్రిల్ ..యాక్షన్.. క్రైమ్ .. మిస్టరీ ఆద్యంతం రక్తి కట్టించనుంది. సంగీత దర్శకుడు గిరీష్ జి ఇదువుం కదందు పోగుమ్ సహా మెలోడియస్ ట్రాక్ లతో సినిమాకు తన అద్భుత మైన బాణీని జోడించారు – సిడ్ శ్రీరామ్ శ్రావ్యంగా పాడిన పాజిటివిటీ.. ఆశను స్వాధీనం చేసుకునే వైద్యం పాట.. ఆకట్టుకుంది. అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం నేత్రికన్ తమిళ్– తెలుగు మలయాళం – కన్నడ భాషల్లో 13న ఆగస్టు 2021 న డిస్నీ హాట్ స్టార్ లో ప్రత్యేకంగా విడుదల కానుంది.నిర్మాత విఘ్నేష్ శివన్ మాట్లాడుతూ.. "ప్రతి చిత్రంతో ప్రేక్షకులకు వారు ఇంతకు మునుపు చూడని కొత్త విషయాలను చూపించడానికి వినోదభరితమైన అనుభవాన్ని అందించడానికి ఇదో ప్రయతనం. నేత్రికన్ విషయంలో గర్వపడుతున్నాము. ఈ చిత్రం ఒక ప్రత్యేకమైన అంధురాలైన మహిళ చుట్టూ కేంద్రీకృతమై కథ నడుస్తుంది. దృష్టి లోపం ఉన్న మహిళగా.. సీరియల్ కిల్లర్ ను గుర్తించడానికి .. బయటకు తెలియని సత్యాలను వెలికితీసేందుకు ఆమె తన ఇంద్రియాలను తన సామర్థ్యాలకు ఉత్తమంగా ఉపయోగిస్తుంది. ఈ చిత్రం అసాధారణమైనది. ఉత్కంఠభరితమైనది – బోల్డ్ కంటెంట్ ని ఆస్వాదించే ప్రేక్షకులు నేత్రికన్ ను ఇష్టపడతారు అని తెలిపారు.

## సినిమాల్లో ట్రై చేయొచ్చుగా అంటే బిగ్ బి మనమరాలు ఆన్సర్ ఇది!



మెరిసిపోయే అందం అన్నంతనే సినిమాల్లోనో.. మోడల్ గానో.. మొత్తంగా గ్లామర్ ప్రపంచంలోకి ఎంట్రీ ఇవ్వొచ్చన్న కామెంట్లు.. ఉచిత సలహాలు ఇవ్వటం చాలామందిలో కనిపిస్తుంది. అందులోని సినిమా నేపథ్యం ఉన్న ఫ్యామిలీ నుంచి వచ్చి ఉంటే.. వారి పరిస్థితి గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ మనమరాలు నవ్య నవేలిని ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరమే లేదు.బాలీవుడ్ హీరోయిన్ కు ఏ మాత్రం తగ్గని అందం.. వన్నె ఆమె సొంతం. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఆమె చేసే పోస్టులు ఆసక్తికరంగానే కాదు.. అందరిని ఆకట్టుకుంటాయి. నవ్యకు భారీగానే ఫ్యాన్స్ ఫాలోయింగ్ ఉంది. ఆమె పోస్టు చేసే పోస్టులను చూసినోళ్లంతా బచ్చన్ ఫ్యామిలీ నుంచి మరో హీరోయిన్ రావటం ఖాయమన్నట్లుగా వ్యాఖ్యలు వినిపిస్తాయి. తాజాగా ఆమె పింక్ కలర్ డ్రెస్ తో ఉన్న ఫోటోను పోస్టు చేసింది. చూసినంతనే వావ్ అనిపించేలా ఉన్న ఈ ఫోటోకు భారీ ఎత్తున సానుకూల స్పందనలు వెల్లువెత్తటమే కాదు.. బ్యూటీఫుల్ అంటూ బోలెడన్ని కాంప్లిమెంట్లు వచ్చాయి.ఒక అభిమాని అయితే కాస్త చొరవ తీసుకొని.. చాలా బ్యూటీఫుల్ గా ఉన్నారు. బాలీవుడ్ లో ట్రై చేయొచ్చుగా అంటూ వ్యాఖ్య చేశారు. దీనికి నవ్య రియాక్టు అయ్యింది. చాలా పొందికగా ఆమె ఆన్సర్ ఇప్పుడు అందరిని ఆకట్టుకుంటోంది. మీ అభిమానానికి థ్యాంక్స్ అంటూనే.. అందమైన మహిళలు వ్యాపారాల్లోనూ రాణించగలరు అంటూ బదులిచ్చింది.తాజా పోస్టుతో తనకు సినిమాల మీద ఆసక్తి లేదన్న విషయాన్ని సూటిగా చెప్పకుండా.. అందమైన మహిళలకు.. వారి ప్రతిభకు గుర్తింపు సినిమాలు మాత్రమే కాదు.. మరిన్ని వేదికలు ఉన్నాయన్న విషయాన్ని చెప్పేసిందని చెప్పాలి. అందాల ముద్దుగుమ్మ అందంలోనే కాదు.. అంతకు మించిన తెలివి సొంతమన్న విషయం తాజా పోస్టుతో స్పష్టమైందని చెప్పాలి.

## లక్ష్య నుండి సరికొత్త పోస్టర్ విడుదల!



నాగ శౌర్య హీరో గా, కేతికా శర్మ హీరోయిన్ గా నటిస్తున్న తాజా చిత్రం లక్ష్య. సంతోష్ జాగర్ల పుడి దర్శకత్వం లో తెరకెక్కుతున్న ఈ చిత్రం కి సంబందించిన సరికొత్త పోస్టర్ ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేయడం జరిగింది. నాగ శౌర్య మరియు కేతికా శర్మ లు కలిసి ఉన్న ఆ పోస్టర్ ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ గా మారుతోంది. శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్ పి మరియు నార్త్ స్టార్ ఎంటర్ టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.నారాయణ్ దాస్ నరంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు, శరత్ మరార్ లు ఈ చిత్రానికి నిర్మాతలు గా వ్యవహరిస్తున్నారు. సృజనమాని చిత్రానికి డైలాగ్స్ అందిస్తున్నారు. కాల భైరవ చిత్రం కి సంగీతం అందిస్తున్నారు.

## పాన్ ఇండియా సినిమాలకు ఆమె మోస్ట్ వాంటెడ్



పాన్ ఇండియా సినిమా అంటే కథతో పాటు సినిమాలో నటించిన హీరో హీరోయిన్ మరియు దర్శకుడు అందరు కూడా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపును కలిగి ఉంటే ఆ సినిమా పై బజ్ ఉంటుంది. ఒక్క భాషకే పరిమితం అయిన హీరో లేదా హీరోయిన్ తో పాన్ ఇండియా సినిమా అంటే ఇతర భాషల్లో బజ్ క్రియేట్ అవ్వడం అంత సులభం కాదు. రెండు మూడు భాషల్లో అయినా సినిమాలు చేసి గుర్తింపు దక్కించుకున్న వారు పాన్ ఇండియా సినిమాలో నటించడం వల్ల ఖచ్చితంగా ఎంతో కొంత ప్రయోజనం ఉంటుంది. అలాంటిది రష్మిక మందన్నా తెలుగు తో పాటు తమిళం.. కన్నడం మరియు హిందీ భాషల్లో నటిస్తూ ఉంది. కనుక పాన్ ఇండియా హీరోయిన్ గా రష్మికను పిలవడంలో ఏమాత్రం సందేహం లేదు. అందుకే ఈ అమ్మడికి తెలుగు లో రూపొందుతున్న పాన్ ఇండియా సినిమాల నుండి పిలుపు అందుతుంది.పాన్ ఇండియా సినిమా అంటే ఇతర భాషల్లో కూడా క్రేజ్ ఉన్న హీరోయిన్ అయితే బాగుంటుంది కనుక రష్మికను ఎంపిక చేయాలనేలా ఆమె క్రేజ్ ను దక్కించుకుంది. ఇప్పటికే తెలుగు లో రూపొందుతున్న పాన్ ఇండియా భారీ చిత్రం పుష్ప లో రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాలో నటిస్తూనే మరో వైపు తమిళంలో కన్నడంలో ఇంకా హిందీలో కూడా నటిస్తుంది. హిందీలో బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ వంటి సూపర్ స్టార్ తో నటిస్తుంది. దాంతో ఈమెకు మరిన్ని ఆఫర్లు క్యూ కడుతున్నాయి.బాలీవుడ్ లో ప్రస్తుతం ఈమె చేస్తున్న సినిమాలు విడుదల అయ్యి సక్సెస్ అయితే మంచి గుర్తింపు దక్కించుకోవడం ఖాయం. సక్సెస్ అయినా కాకున్నా కూడా బాలీవుడ్ ప్రేక్షకుల దృష్టిలో రష్మిక పడుతుంది. కనుక సౌత్ లో ఈమె నటించిన సినిమాలకు అక్కడ బజ్ క్రియేట్ అయ్యే అవకాశం ఉంటుంది. కనుక హిందీలో విడుదల చేయాలనుకున్న సినిమాలకు ఈమెను హీరోయిన్ గా ఎంపిక చేస్తున్నారు.పాన్ ఇండియా సినిమా లు చర్చకు వస్తే రష్మికను పరిశీలిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇటీవల జాతిరత్నాలు ఫేం అనుదీప్ దర్శకత్వంలో ఒక సినిమా ప్రకటన వచ్చింది. తమిళ హీరో శివ కార్తికేయన్ హీరోగా నటించబోతున్న ఆ సినిమా ను తెలుగు మరియు తమిళంలోనే ఒకే సారి తెరకెక్కించి పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారట. ఈ సినిమా షూటింగ్ ను అతి త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నారు. ఈ సమయంలోనే హీరోయిన్ గా ముద్దుగుమ్మ రష్మిక మందన్నాను ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఇప్పటికే అయిదు ఆరు సినిమాలను చేస్తున్న రష్మిక మందన్నా తాజాగా ఈ సినిమాను కూడా చేసేందుకు కమిట్ అవ్వడం జరిగిందని సమాచారం అందుతోంది. రష్మిక మందన్నా తెలుగు లో పుష్ప తో పాటు శర్వానంద్ తో ఒక సినిమాలో నటిస్తుంది. తమిళంలో మరియు హిందీలో కూడా బిజీ బిజీగా ఈమె సినిమాలను చేస్తూనే ఉంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com